నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 10 డిసెంబర్ 2025 15 పేజీలు


### పంచాయతీ ఎన్నికల నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని
- పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి సమస్యలు కలుగకూడదు
- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్‌లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ (మిగతా 2లో)






### గ్రామ పంచాయతీ ఎన్నికలకు

# కట్టుదిట్టమైన భద్రత

- కరీంనగర్ సీపీ గౌస్ ఆలం
- సున్నితమైన పోలింగ్ కేంద్రాలు గుర్తింపు
- అదనపు బలగాల మోహరింపు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలంతెలిపారు. ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు. గత సంఘటనల (మిగతా 2లో)

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ బి. రాజ గౌడ్, (మిగతా 2లో)

# భీమేశ్వర ఆలయ హుండీ ఆదాయం 1.29 కోట్లు



**సూర్య, వేములవాడ**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన పరిధిలోని శ్రీ భీమేశ్వరాలయం నందు – 14 రోజుల హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కింపు నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపులో నగదు రూ. 1,29,27,470, బంగారం, వెండి మిశ్రమ బంగారం 60 గ్రాములు 500 మిల్లి గ్రాములు, మిశ్రమ వెండి 3 కిలోల 800 గ్రాములు వచ్చినట్లు ఈవో ఎల్ రమాదేవి పేర్కొన్నారు. ఎస్పీఎఫ్, హెూమ్ గార్డ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూశారు. ఈ హుండీ లెక్కింపులో ఏసీ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ అర్చకులు, శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి వారు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

- తెలంగాణ ఏర్పాటు సోనియాతోనే
- ఇందిరమ్మ ఇళ్లకు విడతల వారీగా నిధులు విడుదల
- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దిశగా సీఎం రేవంత్ రెడ్డి కృషి
- గ్లోబల్ సమ్మిట్ ద్వారా విదేశీ పెట్టబడులు
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి:**

నియోజకవర్గ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చి ప్రత్యేక రాష్ట్ర హామీని నిలబెట్టుకున్న నాయకురాలు సోనియా గాంధీ అని అన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబానికి చెందినవారని, నిబద్ధత కలిగిన నాయకురాలని (మిగతా 2లో)



# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**(మొదటి పేజి తరువాయి)**

గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు వెంకటేశ్వర్లుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహించనున్న మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికలను ఎటువంటి సమస్యలూ తలెత్తకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కొరకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, రెండు వందల మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండకుండా చూడాలన్నారు. సర్పంచ్, ఉపసర్పంచ్ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిచేయాలన్నారు.




### మొదటి విడత ఎన్నికలకు సంసిద్ధంగా ఉన్నాం

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు పూర్తి సంసిద్ధతతో ఉన్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సంఘం కమిషనర్ కు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల యంత్రాంగం, పోలీసు శాఖ పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మొదటి విడతలో గంగాధర, చొప్పదండి, రామడుగు, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ (5 ) మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయని, ఈ 5 మండలాల్లోని 92 గ్రామ పంచాయతీలకు గాను, మొత్తం 866 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పీఓ (ప్రిసైడింగ్ ఆఫీసర్లు), ఏపీఓ (అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు), ఇతర అధికారులకు శిక్షణ పూర్తయిందని తెలిపారు. ఎన్నికల సామాగ్రిని సంబంధిత ఎంపీడీఓలకు ఇప్పటికే అందజేశామని అన్నారు. మొదటి విడత ఎన్నికలకు సంబంధించి విధులు నిర్వహించే సిబ్బంది చివరి ర్యాండమైజేషన్ ప్రక్రియ కూడా పూర్తి చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న పోలీసు కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలీసు శాఖ తరపున అవసరమైన అన్ని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సరిపడా భద్రత, సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేశామని సీపీ తెలిపారు. రూట్ మొబైల్ అధికారులు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్లను కేటాయించామన్నారు. ఎన్నికలు జరిగే 5 మండలాల్లో సమాచారం వేగంగా చేరవేసేందుకు వీలుగా, వైర్ లెస్ కమ్యూనికేషన్ కోసం అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేశామని, పూర్తి సంసిద్ధంగా ఉన్నామని సీపీ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

**(మొదటి పేజి తరువాయి)**

ఆధారంగా, శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి, వాటిని సున్నితమైన/సమస్యాత్మక కేంద్రాలుగా వర్గీకరించారు. ఈ కేంద్రాలు కమిషనరేట్ పరిధిలోని మొత్తం పోలింగ్ కేంద్రాల్లో 19 శాతం వరకు ఉన్నాయని సీపీ తెలిపారు. ఈ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరిస్తారు. ఈ ప్రాంతాల్లో ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించడానికి ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో ఒక స్టాటిక్ పోలీసు పార్టీ, ప్రతి మార్గంలో (రూట్) ఒక రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ను కేటాయించారు. ఈ ఫోర్స్లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్తో సిద్ధంగా ఉంటారు. కమిషనరేట్ పరిధిని మొత్తం 104 క్లస్టర్లుగా విభజించారు. ఎన్నికలు ప్రారంభం నాటి నుండి ఈ క్లస్టర్లలో ప్రివెంటివ్ పెట్రోలింగ్ నిర్వహించడానికి సిబ్బందిని కేటాయించారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో నిత్యం జరిగే పెట్రోలింగ్తో పాటు, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులను అదనంగా రాత్రి గస్తీ కోసం కేటాయించారు.?శాంతి భద్రతలు, విశ్వాసాన్ని పెంచేందుకు ఫ్లాగ్ మార్చ్లను తప్పనిసరిగా నిర్వహించాలని సీపీ ఆదేశించారు. ఈ మార్చ్లలో ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించాలని సూచించారు.?ఎన్నికల నియమావళి అమలులో భాగంగా ఇప్పటివరకునమోదైన అక్రమ మద్యం కేసులు 132,స్వాధీనం చేసుకున్న మద్యం విలువ రూ.10,71,150 (మొత్తం 1447.7 లీటర్లు),ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసులు 06,నగదు స్వాధీనం రూ.1,00,000/- (నగునూరు %శ% రోడ్డు వద్ద వాహన తనిఖీల్లో పట్టుబడింది), ఏకగ్రీవమైనవి 05 సర్పంచులు, 387 వార్డు సభ్యులు ఎన్నికల సందర్భంగా అధికారులు చేయవలసిన, చేయకూడని పనుల గురించి వివరాలు పొందుపరిచిన ఒక చిన్న హ్యాండ్బుక్లెట్ను తయారు చేసి అధికారులందరికీ అందజేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు, కమిషనరేట్ పరిధిలోని రౌడీ షీటర్ల బైండోవర్లను పూర్తిగా పూర్తి చేసి, వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు సీపీ వెల్లడించారు.?ఎన్నికలు ప్రశాంతంగా,విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని సీపీ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్ గా గెలిపిస్తే మల్కపేట రూపు రేఖలు మారుస్తా..

**- గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా - సర్పంచ్ అభ్యర్థి ఎదురుగట్ల అంజయ్య గౌడ్**

**సూర్య కోనరావుపేట(02)**

కోనరావుపేట మల్కపేట గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే మల్కపేట గ్రామ రూపు రేఖలను మార్చి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి ఎదురుగట్ల అంజయ్య గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో ఇంటింటా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు ప్రజల మనిషిగా ముందుకు వచ్చానని ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటేసి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణాలను చేపట్టి అభివృద్ధిలో బాగమయ్యాయని గుర్తు చేశారు. పదవిలో లేకున్న గ్రామంలో సహాయ సహకారాలు అందించానని గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడు ముందుంటానని ప్రజా సేవ చేసేందుకు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని రాష్ట్రస్థాయిలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని హామీ ఇచ్చారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి..అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని గ్రామస్తులను వేడుకున్నారు. డిసెంబర్ 11న జరిగే ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



## ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**(మొదటి పేజి తరువాయి)**

ఎలక్షన్ అబ్జర్వర్లు, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు1406 (పీవో- ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ), ఇతర పోలింగ్ అధికారులు 2005 (ఓపివో )లను మొదటి విడత కొరకు కేటాయించినట్లు తెలిపారు. నియమించిన ఎన్నికల సిబ్బంది ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ జిల్లా కలెక్టర్ కు వివరించారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**(మొదటి పేజి తరువాయి)**

కొనియాడారు. దేశ ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా, దేశ హితాన్ని దృష్టిలో పెట్టుకుని మన్మోహన్ సింగ్ను ప్రధానమంత్రిని చేశారని గుర్తు చేశారు. సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ వచ్చి ఉండేదే కాదని గత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్న వ్యాఖ్యలను ప్రస్తావించారు. తెలంగాణను దేశంలో అగ్రస్థానానికి తీసుకెళ్లడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ద్వారా విదేశీ పెట్టుబడులు తీసుకురావడంలో సీఎం ప్రత్యేకంగా శ్రమిస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసిందని విమర్శించారు. అయినప్పటికీ రాష్ట్రాన్ని ఆర్థికంగా నిలబెట్టేందుకు ప్రస్తుత ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. ప్రస్తుతం నెలకు రూ.6 వేల కోట్ల వడ్డీ భారం పడుతోందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల మంది నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామని చెప్పారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ప్రస్తుత ప్రభుత్వానిదని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ను సీఎం రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నారని తెలిపారు. మరో 20 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధి దిశగా ఈ సమ్మిట్ నిర్వహిస్తున్నామనీ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లపై విమర్శలు చేసిన బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. పేదలకు ఇండ్లు ఇస్తూ, ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నామని స్పష్టం చేశారు. గత సీఎం, వారి కుటుంబ సభ్యులు ఫామ్ హౌజులు, బంగ్లాల నిర్మాణాలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంగనభట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, నాయకులు సీపతి సత్యనారాయణ, సుముక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాటలతో కాదు...పనులతో మాట్లాడతా

**- సర్పంచి అభ్యర్థి ముదాం రవి**

**సూర్య - కథలాపూర్**




మాటలతో కాదు పనులతో మాట్లాడుతానని సిరికొండ గ్రామ సర్పంచి అభ్యర్థి ముదాం రవి మంగళ వారం విస్తృతంగా ప్రచారం నిర్వహిం చారు. మొదటి ఏడాది లోనే ప్లాస్టిక్ రహిత గ్రామంగా చేస్తాననీ హామీ ఇచ్చారు. ఉంగరం గుర్తు కు ఓటు వేయాలని ఓటర్లను కోరుతూ మీలో నేను ఒకడినని నన్ను గెలిపిస్తే మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు తీరుస్తానని అన్నారు. బడి పిల్లల కోసం పాఠశాల లో ఉన్న సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని మాట ఇచ్చారు. గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా చేస్తానని ప్రకటించారు. నేను మాటలతో కాదు పనులతో మాట్లాడుతానని చెప్పారు. నేను గతంలో గ్రామానికి సేవ చేసిన ప్రతిదీ ప్రజలు నాకు గుర్తు చేస్తున్నారని అన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 10 డిసెంబర్ 2025 3


## ఇంటి పన్ను వసూలు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- వివిధ అంశాలపై సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం**



సూర్య రాజన్న సిరిసిల్ల

సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇంటి పన్ను వసూలు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇంటి, నీటి పన్ను వసూలు, ట్రేడ్ లైసెన్స్, తడి, పొడి చెత్త సేకరణ, వివిధ అభివృద్ధి పనుల పురోగతి, సిబ్బంది, వాహ నాల అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇప్పటిదాకా ఇంటి, నీటి పన్ను వసూలుపై ఆరా తీశారు. అధికారులు, సిబ్బందితో ఒక ప్రణాళిక ప్రకారం వసూలు చేయాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో తడి, పొడి చెత్త సేకరణ, ఎన్ని ట్రాక్టర్లు, ఆటోలు ఉన్నాయి? సెగ్రిగేషన్ చేసే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే ప్రారంభించిన రోడ్లు, మురుగు కాలువలు, జంక్షన్ల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో షెటర్ల వివరాలపై ఆరా తీశారు. ట్రేడ్ లైసెన్స్, మెప్మా పరిధిలో మహిళా సంఘాల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో సిరిసిల్ల, వేముల వాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, డీటీసీపీఓ అన్సార్, డీఈలు, టీపీవోలు తదితరులు పాల్గొన్నారు.


## అక్రమ నిర్మాణాలపై చర్యలేవి..?

**- ఇందిరమ్మ ఇండ్ల స్థలాలలో అవకతవకలు - ఫిర్యాదులు చేస్తున్న నోటీసులతో కాలక్షేపం చేస్తున్న అధికారులు**

**- పలుమార్లు పత్రికల్లో ప్రచురితమైన చర్యలు శూన్యం - బిజెపి నాయకుడు మీస శంకర్**

సూర్య,ముస్తాబాద్

ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో బిజెపి నాయకుడు మీస శంకర్ గ్రామపంచాయతీ దగ్గర విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ...గత పది సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు కేటాయించారు. కొంతమంది స్థానికంగా ఇల్లు కట్టుకోగా, ఇంకొంతమంది ఆర్థిక ఇబ్బందులతో ఇల్లు కట్టుకోలేకపోయారు. ఇప్పుడు ఆ స్థలాలలో ఎక్కడి నుండో వచ్చిన స్థానికేతరులు పట్టాలు లేకుండా అక్రమంగా ఇల్లు నిర్మించుకున్నారని అన్నారు. ఈ నిర్మాణాలకు గ్రామపంచాయతీ సిబ్బంది డబ్బులు తీసుకొని సహకరించారని ఆవేదన చెందారు. పలుమార్లు పలు వార్తా పత్రికల్లో ప్రచురితమైన కానీ ప్రచురితానికే కానీ తనకేమి సంబంధం లేదన్నట్టు స్థానిక కార్యదర్శి వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామపంచాయతీ అధికారులపై చర్యలు తీసుకొని స్థానిక నిరుపేదలకు స్థలాల కేటాయించాలని కోరారు. ఈ విషయంపై గ్రామ పంచాయతీ సెక్రటరీని వివరణ కోరగా ఫిర్యా దులు చేస్తున్నా ఆక్రమణదారులకు నోటీసులు ఇస్తామని,పై అధికారులకు తెలియజేస్తామని సంబంధిత కార్యదర్శి కాలయాపన చేస్తున్నారు. ప్రభుత్వ భూముల రక్షణపై రెవెన్యూ అధికారు లకు ఉన్న చిత్తశుద్ధి ఎంతో తేటతెల్లమవుతుంది అని అన్నారు.



## కెసిఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్ర సాకారం

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య - సిరిసిల్లలో ఘనంగా బిఆర్ఎస్ విజయ్ దివస్ వేడుకలు**



సూర్య రాజన్న సిరిసిల్ల

తెలంగాణ జాతిపిత,కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష తోనే తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం సాకారం అయిందని బిఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన బిఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ దీక్ష విరమించిన రోజైన డిసెంబర్ 9 పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా విజయ్ దివస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద విజయ్ దివస్ పురస్కరించుకొని బెలూన్లను ఎగురవేశారు. అనంతరం జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట ఆగయ్య మాట్లాడుతూ కెసిఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తల వంచక తప్ప లేదన్నారు. కెసిఆర్ దీక్షకు దిగివచ్చిన ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించినప్పటికీ,నాటి ఆంధ్ర పాలకుల కుయుక్తులతో వెనక్కి తగ్గిందన్నారు. అయినా ఉవ్వెత్తున ఉద్యమాన్ని చేపట్టి ఆంధ్ర పాలకుల బానిసత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కల్పించిన గొప్ప నాయకుడు కేసిఆర్ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, దేశానికే రోల్ మోడల్గా నిలిచిందని ఆయన వెల్లడించారు. అబద్ధపు హామీలతో ప్రస్తుతం గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా మోసం చేస్తుందని ఆరోపించారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని,కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆరెస్ అధ్యక్షులు జిందం చక్రపాణి మాజీ,మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మాజీ టెక్స్టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్యలతో పాటు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

సూర్య, వేములవాడ



వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ చెక్కపల్లి బస్టాండ్ లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకట స్వామి, నాయకులు చిలక రమేష్, కూరగాయల కొమురయ్య, పాత సత్యలక్ష్మి, బొజ్జ భారతి, సూగూరి లక్ష్మి, నిత్యానందరావు, పులి రాంబాబు,పీర్ మహమ్మద్, ఇప్పపుల అజయ్, పుల్కం రాజు, గూడూరు మధు, అన్నారం శ్రీనివాస్, వస్తాది కృష్ణ, సాబీర్, ముప్పిడి శ్రీధర్, కోలకాని రాజు, కొక్కుల రాజు, నాగుల రాము, నాగుల విష్ణు, నాగుల మహేష్, అరుణ్ తేజ్ చారి, రజాక్, రాజేశం, తిరుపతి, చంద్రశేఖర్, ప్రకాష్, అంజయ్య, సాగర్, భాను, రాజు తదితరులు ఉన్నారు.

## కొత్తపల్లిలో రెండు వార్డులు ఏకగ్రీవం

**- రెండు వార్డులు యాదవులే కైవసం**

సూర్య, గంభీరావుపేట



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో రెండు వార్డులు ఏకగ్రీవమయ్యాయి. గ్రామంలో సర్పంచ్ పదవి జనరల్ రిజర్వ్ అయింది. దీంతో అక్కపల్లి రాజా నరసింహ రెడ్డి,ఎలుకమారుతి,జోగు దేవరాజు,దమ్మ శ్రీనివాస్,నాగపురి బాలరాజు గౌడ్, నాగపురి శ్రీనివాస్,మెడ భాస్కర్లు సర్పంచ్ పదవులకు పోటీలో ఉన్నారు. గ్రామపంచాయతీలో 12 వార్డు స్థానాలు ఉండగా, మూడవ వార్డు మెంబర్ అభ్యర్థి బీనమేని ప్రియాంక-శ్రావణ్ యాదవ్, 5వ వార్డు మెంబర్ అభ్యర్థి బొల్లారపు బాలమణి-గోపాల్ యాదవ్లు ఏకగ్రీవ మయ్యారు. రెండు వార్డులు యాదవ సామాజిక వర్గానికి చెందినవారు ఏకగ్రీవం కావడంతో యాదవ నాయకులు, పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

**- హాజరైన జిల్లా అధికారులు, సిబ్బంది**

సూర్య, రాజన్న సిరిసిల్ల



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రోడ్స్ అండ్ బిల్డింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్ ఆవిష్కరించారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది హాజరు కాగా, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పాటిస్తూ అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, సీపీఓ శ్రీనివాసాచారి, డాక్టర్స్ అధ్యక్షుడు డీపీహెచ్ఓ రవీందర్ రెడ్డి, ఏవో రాంరెడ్డి పాల్గొన్నారు.

## 30.6 లీటర్ల మద్యం స్వాధీనం

సూర్య, ముస్తాబాద్



ఎన్నికల కోడ్ అమలులో ఉండగా మద్దికుంట గ్రామానికి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ముస్తాబాద్ పోలీసులు మంగళవారం రోజున పట్టుకున్నారు. 167 క్వార్టర్ బాటిళ్లు,సుమారు 30.6 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకోని,మోహినికుంట గ్రామానికి చెందిన పల్లాటి కుమార్పై కేసు నమోదు చేసి కార్ని సిజ్ చేసారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తితో బార్ అసోసియేషన్ భేటీ

**- వేములవాడ కోర్టు సమస్యలపై వినతి**

సూర్య, వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజను వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి నీరజని శాలువాతో సన్మానించి, రాజన్న లడ్డు ప్రసాదం అందజేశారు. అనంతరం వేములవాడ కోర్టుకు సంబంధించిన పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు అధ్యక్షులు సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్దన్, నాగుల సంపత్ కుమార్, గుజ్జె మనోహర్, కనికరపు శ్రీనివాస్ గంప మహేష్, కనపర్తి రాజశేఖర్, గుడిపెల్లి మహేష్, లేడీ రిప్రజెంటివ్ జక్కుల పద్మ ఉన్నారు.

## వాహన తనిఖీల్లో రూ.3 లక్షల పట్టివేత

సూర్య, గంభీరావుపేట




గంభీరావుపేట మండలం పెద్దమ్మ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీల్లో రూ.3 లక్షల నగదు పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కామారెడ్డి-సిరిసిల్ల సరిహద్దు పెద్దమ్మ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ. 3 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.



సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

జగిత్యాల

బుధవారం 10 డిసెంబర్ 2025 4


# చెరువుల పునరుద్ధరణకు ఏడు కోట్ల రూపాయల మంజూరు

## - ఎన్నికలు ఏకగ్రీవం హర్షనీయం - ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ 21వ వార్డులో 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,4వ వార్డులో చెరువు కట్ట పోచమ్మ ఆలయం వద్ద 4 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. అంతకుముందు వార్డు అభివృద్ధి కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ని డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య స్వగృహంలో శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల మున్సిపల్ అధికారులు,ప్రజలు ఇంటి నిర్మాణాలు,వాణిజ్య సముదాయాలు నిర్మించే ముందు ముందు తరాల కోసం ఆలోచన చేయాలని,సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపట్టరాదని కోరారు. జిల్లా కేంద్రం



లోని ఒక్కో చెరువు కు 3.5 కోట్లతో మోతే,చింత కుంట చెరువు పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో ఎస్సీ సబ్ ప్లాన్, ఈజీఎస్ నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేయటం జరిగింది అని,నియోజకవర్గంలో 9 గ్రామాలు ఏకగ్రీవం కావడం ఆనందదాయకం అని,ప్రభుత్వానికి మద్దతుగా ఉన్న అందరూ ఎన్నిక అయ్యారని అన్నారు.పట్టణములో నాణ్యత తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అన్నారు. రోడ్డు వేయకముందు మంచి నీటి పైప్ లైన్ వేసుకోవాలని,రోడ్డును ధ్వంసం చేయవద్దు అని,అధికారులు,ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని అన్నారు.నిరుపయోగంగా ఉన్న ధరూర్ క్యాంప్ ట్యాంక్‌ను ఉపయోగంలోనికి తీసుకు రావడం వల్ల ప్రజలకు ఉపయోగంగా మారిందని అన్నారు.కొత్త బస్టాండు ధర్మ సముద్రంఎస్ కె ఎన్ ఆర్ వద్ద నూతన నీటి ట్యాంక్ నిర్మాణంలో ఉన్నాయి అని అతిత్వరలో తాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం



ఇవ్వడం తోనే నేడు రాష్ట్రంలో అత్యధిక నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అని,రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంతో వెళ్లి ధన్యవాదాలు తెలిపారు అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్, స్తానిక మాజీ కౌన్సిలర్ అల్లే గంగ సాగర్,క్యాదసు నవీన్,డిఈ ఆనంద్, ఎఈ అనిల్, నాయకులు క్యాదసు నాగయ్యా,బాలే శంకర్,చెట్పల్లి సుధాకర్ దుమాల రాజ్ కుమార్, టిపిబిఓ శ్రీకర్, తాజా మాజీ కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పట్టణ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కావాలంటే విద్యావంతురాలైన సుస్మిత గెలిపించండి

## - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

**సూర్య కోరుట్ల రూరల్**

విద్యావంతురాలకు ఒక అవకాశం ఇవ్వండి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి ప్రతి ఆడబిడ్డను పలకరిస్తూ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి జరగాలంటే విద్యావంతురాలైనటువంటి సంఖ్య సుస్మిత రాకేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇప్పటివరకు ఏదైతే కెసిఆర్ పెట్టిన పెన్షన్ విధానాన్ని మాత్రమే అమలు చేస్తున్నారని పెంచుతామన్న 2500 తులం బంగారం ఎవ్వరికి కూడా ఇవ్వడం లేదని ప్రజలకు గుర్తు చేశారు ఏదైనా పథకం పెడితే




ఓట్ల పథకంగానే పెడతూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు కానీ కెసిఆర్ అలా కాదని అడబిడ్డలకు ఎన్నికలు జరిగే ప్రాంతాల లోని చీరలు పంపిణీ చేసి ప్రజలను మోసం చేస్తున్నారని కెసిఆర్ పెట్టిన సంక్షేమపథకాలను పేరు మార్చి పథకాల అందిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు ఇప్పటివరకు ఎంతమందికి చీరలను చీరలు పంపిణీ చేశారని మీ చీరల పంపిణీ ఏమైంది అన్నారు. అలాగే గ్రామంలోని కొందరు వ్యక్తులు గుట్టల్ని మాయం చేశారు. వాగులోని ఇసుకను మాయం చేశారు మళ్లీ అలాంటి వ్యక్తిని గెలిపిస్తే ఊరుకు అభివృద్ధి కాదు అంధకారమే అవుతుందని ఎమ్మెల్యే సంజయ్ అన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, స్థానిక మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, సర్పంచ్ అభ్యర్థిని సంకేలా సుస్మిత, రాకేష్, జగన్ రావు, శైలజ, ఉమారాణి, సురేష్, జీవన, లావణ్య, గ్రామంలోని యువత మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఒకసారి సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

**- పాన గుర్తుకు ఓటు వేసి-సేవ చేసుకునే అవకాశం కల్పించండి**

**- మ్యాడంపల్లి సర్పంచ్ అభ్యర్థి తరాల తిరుపతి**

**సూర్య మల్యాల**



గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు సేవ చేస్తానని మ్యాడంపల్లి సర్పంచ్ అభ్యర్థి తరాల తిరుపతి అన్నారు మంగళవారం గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాన గుర్తుకు ఓటు వేసి గెలిపించిన వెంటనే ఆడబిడ్డ పుడితే సొంతంగా రూ. 5 వేలు చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా పాఠశాలలో మరుత్తులు మల్లన్న టెంపుల్ వద్ద మంచినీళ్లు సరఫరా మడలేశ్వరిస్వామి ఆలయ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం పాత మాల వాడ నుంచి సుద్ధపెల్లి వరకు తాడు రోడ్డు నిర్మాణం పారిశుద్ధపై ప్రత్యేక దృష్టి పెడతా అన్నారు గ్రామంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు రేషన్ కార్డులు అందేలాగా కృషి చేస్తానని హామీ ఇస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు గ్రామంలోని మహిళలు యువకులు వృద్ధులు పెద్దల సహకారంతో సర్పంచ్ గెలిచి గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా నిలుపుతానాని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కేసీఆర్ ఆమరణ దీక్షతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు

**- మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

**సూర్య మెట్‌పల్లి**



మలిదశ తెలంగాణ ఉద్యమంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష వలన అప్పటి కేంద్ర ప్రభుత్వం తలవంచి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. మంగళవారం విజయ్ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ మేరకు పట్టణంలోని అంబేద్కర్ పార్కులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చావు నోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడని ఆయన ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల ధైర్య సాహసాలు, ఉద్యమస్ఫూర్తి చరిత్రలో స్థిరస్థాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాల సర్పంచులు ఏకగ్రీవం

**సూర్య పెగడపల్లి**





మండలంలోని గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల నామినేషన్లు మంగళవారంతో పూర్తి కాగా, రెండు గ్రామాలు రాములపల్లి,రాజారాం పల్లి గ్రామాల సర్పంచులు ఏకగ్రీవం అయినట్లు ఎంపిడిఓ ప్రేమ్ సాగర్ తెలిపారు. రాముల పల్లి గ్రామంలో నలుగురు అభ్యర్థులు పోటీ చేయగా ముగ్గురు అభ్యర్థులు విత్ డ్రా చేసుకోగా పోటీలో మిగిలిన అమెరిశెట్టి లక్ష్మీనారాయణ (మల్లా రెడ్డి) ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వగా, రాజారామ్ పల్లి గ్రామ సర్పంచ్‌గా ఇస్లావత్ రమేష్ నాయక్ ఎన్నికైనట్లు తెలిపారు.మిగిలిన గ్రామాల్లో బరిలో ఉన్న అభ్యర్థులకు అధికారులు గుర్తులు కేటాయించడంతో పల్లెల్లో ప్రచారం ఊపందుకొనుంది.

# ప్రజల ఆశీస్సులే మాకు కొండంత అండ

**- ఆదరించి గెలిపించండి-గ్రామం అభివృద్ధి చేస్తా**

**- తాటిపల్లి అభ్యర్థిని బెజ్జంకి గౌరవ చిన్న దుర్గయ్య**

**సూర్య మల్యాల**



ప్రజల ఆశీస్సులే తనకు కొండంత అండ అని మల్యాల మండలం తాటిపల్లి గ్రామ అభ్యర్థిని బెజ్జంకి గౌరవ చిన్న దుర్గయ్య అన్నారు. స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆమె గడపగడపకు వెళ్లి మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్‌గా గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. మీరంతా ఆశీర్వదించి తనను సర్పంచ్‌గా గెలిపించిన వెంటనే గ్రామంలో ఆడబిడ్డ పుడితే రూ.2016,అంత్యక్రియల కోసం 2000 రూపాయలు గ్రామ సెంటర్‌లోని సీసీ కెమెరాలు రోడ్డు శుభ్రంగా డ్రైనేజీలు పరిశుభ్రంగా అనేక సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. గ్రామంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు రేషన్ కార్డులు అందేలాగా కృషి చేస్తానని హామీ ఇస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# మనోభావాన్ని దెబ్బతీసిన ప్రధానోపాధ్యాయులుపై తగిన చర్యలు తీసుకోవాలి

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022లో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన మానుపాటి బన్నా అనే ప్రధానోపాధ్యాయులు నా యొక్క మనోభా వాలు దెబ్బతినే విధంగా నన్ను ఎస్ఎంసి చైర్మన్‌గా కొనసాగకుండా, నా యొక్క పదవీకాలం ముగియకున్నా నన్ను అన్యాయంగా పదవి నుండి తొలగించి ఏ విధమైన ప్రభుత్వ ఉత్తర్వులు లేకు న్నా నన్ను ఎస్ఎంసి పదవి నుండి తొలగించి నూతన కమిటీని ఎన్నుకున్నాడని మంగళవారం రోజు పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఇట్టే గణే ష్ తెలిపారు. దీనిపై ఆనాడు సంబంధిత విద్యాశాఖ అధికారులైన మండల విద్యాధికారి,జిల్లా విద్యాధికారులను సమాచార హక్కు చట్టం ప్రకారం అడుగగా నాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని అన్నారు. ఆ రోజులలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల అభివృద్ధి కొరకై మంజూరైన 22 లక్షల రూపాయల నిధులను దుర్వినియోగపరిచేందుకే నన్ను తొలగించినట్లు అనుమానం కలుగుతుంది అని అన్నారు. ఈనెల గురువారం రోజు సమాచార హక్కు చట్టం కమిషనర్ ఇచ్చిన నోటీసుకు కార్యాలయానికి వచ్చిన విద్యాశాఖ అధికారులు 2023లోనే ప్రధానోపాధ్యా యులు బన్నాకు ఒక సంవత్సరం పాటు ఇంక్రిమెంట్లను రద్దు చేసినట్లు తెలిపారు. సమాచారాన్ని గోప్యంగా ఉంచిన మండల, జిల్లా విద్యాధికారులను, ప్రధానోపాధ్యాయులు బన్నపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని కోరారు. లేనియెడల ఉన్నత న్యాయ స్థానంలో న్యాయం కోసం పోరాడుతానని అన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
బుధవారం 10 డిసెంబర్ 2025


# ఆపదలో అండగా... అభివృద్ధిలో మెండుగా...

## - ఆదర్శ గ్రామమే లక్ష్యంగా - గెలుపు దిశగా ఆడెపు సౌందర్య వెంకటేశం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

సేవాగుణం ... ఆపదలో అండగా..... గ్రామ అభివృద్ధిలో ముందుండి నడిపించాడు. ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దేందుకు నిత్యం ప్రజల్లో ఉంటూ అహర్నిశలు కృషి చేశాడు. నిత్య కృషి వలురు, శ్రామికుడు గ్రామ అభివృద్ధిలో ముందు ఉండి నడిపించాడు. తను చేసిన అభివృద్ధి తనను గెలిపిస్తుందని ఆడపు వెంకటేశం ముందుకు వెళ్తున్నాడు. ఆసుపత్రి, మరణ సమయంలో ఆపదలో అన్న అంటే అక్కున చేర్చుకుని అండగా నిలిచాడు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాలు తనవిలా భావించి నిస్వార్థంగా పనిచేశారు. గ్రామాల్లో అంతర్గత రోడ్లతోపాటు పలు అభివృద్ధి పనులలో ముందుండి నడిపించారు. గతం కంటే నేడు గ్రామంలో ప్రశాంత వాతావరణ నెలకొంది. యువత చెడుదారులు వెళ్లకుండా సన్మార్గం లో నడిపించాడు. గ్రామ కూడలిలో సీసీ కెమెరాలతో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిత్యం కంటికి రెప్పలా చూశాడు. పేదలకు అండగా ఉంటూ సేవే లక్ష్యంగా పనిచేశారు. కులాలకు అతీతంగా ప్రతి సంఘానికి తన వంతు కృషిగా పనిచేశారు. ఆపద వచ్చిందంటే అక్కడ ప్రత్యక్షమై అండగా నిలిచారు. శుభకార్యమైన అశుభ కార్యమైన నేనున్నానని తన వంతుగా కృషి చేశారు. గ్రామాల్లో వినాయక మండపాలు, ఆలయాలు నిర్మాణాల కోసం సాయం అడుగుతే ఆలస్యం లేకుండా పూర్తి చేశారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాడు. తనలాగే తన భార్య సౌందర్యను ఆశీర్వదించాలని ప్రజలను వేడుకుంటున్నారు.




**ప్రజల దాహార్తి కోసం వాటర్ ప్లాంట్ నిర్మాణం...**

గతంలో మంచినీటి కోసం ప్రజలు ఇబ్బంది పడేవారు. సర్పంచ్ గా గెలవకముందే వేసవి కాలంలో ప్రజలకు వాటర్ ట్యాంకర్ల ద్వారా నిరంధించారు. మహిళల కష్టాలు తీర్చడంతో ప్రజల గుండెలో నిలిచారు. ప్రజల హామీ మేరకు గెలవగానే శుద్ధ జల కేంద్రం గ్రామంలో నిర్మించి మంచినీరు అందించారు.

**గ్రామంలో ప్రశాంత వాతావరణం...**

గ్రామంలో ఐదేళ్లు కష్టాలకుఓర్చి.. అవమానాలు భరించి. ఎన్ని ఇబ్బంది పెట్టిన సహనంతో ముందుకు సాగాడు. శత్రువును కూడా దగ్గరికి పిలిచి మాట్లాడారు. వారు మార్పు వచ్చేలా చేశారు. ఇలా గ్రామంలో ప్రశాంత వాతావరణ నెలకొనేందుకు నిత్యం పరితపించారు.

**గతంలో రోడ్ల తో ఇబ్బందులు ...**

గతంలో రైతులు దేవుని పల్లె దారిలో వెళ్లాలంటే నరకయాతన అయ్యేది. పశువులకు మనుషులు పోవాలంటే కూడా ఇబ్బందికరంగా ఉండే. నేడు బీటీ రోడ్డు కావడంతో ప్రజలు సంతోషంగా వెళుతున్నారు. అలాగే ఊరి నుండి దర్గాకు వెళ్లాలంటే రెండు రోడ్యంలతో వర్షాలు వచ్చాయంటే ఇబ్బందికరంగా ఉండేవి. అటుగా వెళ్లాలంటే నీరు చేరి వాహనాలు దాటకుండా కష్టంగా మారింది. రెండు రెడ్ డ్యాములు పూర్తి కావడంతో వర్షం వచ్చిన ఇప్పుడు ఎలాంటి సమస్యలు లేవు.

**5 ఏళ్లలో చేసిన అభివృద్ధి పనులు...**

– రాఘవపూర్ నుండి దేవిని పల్లెకు వెళ్లి బైపాస్ బీటీ రోడ్డు నిర్మాణం – గ్రామంలో నూతన హంగులతో ప్రజల సహకారంతో పోచమ్మ గుడి నిర్మాణం – బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట – గౌడ సంఘం కోసం ఎల్లమ్మ గుడి నిర్మాణం – గ్రామ పంచాయతీ నిర్మాణం – అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం పూర్తి – ఐకెపి కొనుగోలు కేంద్రం వద్ద చదును చేసి లైటింగ్ ఏర్పాటు – వైకుంఠ రథం కొనుగోలు – ప్రైమరీ స్కూల్ కాంపౌండ్ నిర్మాణాలు – రోడ్డు డ్యాములు నిర్మాణాలు – ఎస్సారెస్పీ కాలువ నుండి చెరువు నింపేందుకు పైపులైన్ – రైతు వేదిక నిర్మాణం –ఇప్పుడు ఇచ్చే గెలిస్తే చేసే హామీలు చెరువు కట్టపై బీటీ రోడ్డు నిర్మాణం – రైతుల కోసం అలుగు, యాపలాకు వద్ద బ్రిడ్జిల నిర్మాణం–చెరువు కట్ట కింద డ్రైన్ నిర్మాణం – దర్గా నుండి ఊరిలోకి బీటీ రోడ్డు నిర్మాణం – గోదాం నుండి గొల్ల కురుమల కోసం బైపాస్ రోడ్డులో నిర్మాణం

**- ప్రజలు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి....**

**ఆడెపు వెంకటేశం (రాఘవపూర్, మాజీ సర్పంచ్)**

ప్రజలే నా బలం... అభివృద్ధి నా లక్ష్యం...పజలు మళ్లీ ఆశీర్వదించి సౌందర్యను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలను వేడుకుంటున్నారు. రైతు కుటుంబం నుండి వచ్చిన నేను రైతుల సమస్యలు, ప్రజల సమస్యలు నేరుగా తెలుసునని. చేసిన పనులు, అభివృద్ధి సేవలు, ప్రజలకు కష్టాల్లో అండగా ఉన్న నన్ను ప్రజలే గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.









# ఏకగ్రీవం అయిన గ్రామ పంచాయతీ

## - సర్పంచ్, వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక

## -సర్పంచ్‌గా రవికుమార్ ముదిరాజ్, ఉప సర్పంచ్‌గా పెండెం శ్రీకాంత్

**సూర్య ఓదెల**

పెద్దపల్లి జిల్లా లోనే చరిత్రను తిరగరాసిన గ్రామం పిట్టల ఎల్లయ్యపల్లె ఆ గ్రామంలో స్థానిక ఎన్నికల సందర్భంగా 8 వార్డులు సర్పంచ్ పదవులకు ఏకగ్రీవ తీర్మానాలతో ఎన్నుకోవడం సెన్సేషనల్‌గా మారింది. ఇలాంటి గ్రామం మొత్తం పాలక మండలినీ చేయడం ఇదే మొదటి సారి ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న. గ్రామ ప్రజలు స్థానిక నాయకులకు ఎంతో ఆనందాన్ని ఉత్సాహాన్ని కల్పించేది ఇదే ఉత్సవం మిగతా గ్రామాలు చూపించాలని మన ఊరు కోరుతున్నారు. ఏకగ్రీవం అయినా అభ్యర్థుల పేర్లు సర్పంచ్‌గా ముదిరాజ్ ముద్దుబిడ్డ పిట్టల రవి కుమార్ ముదిరాజ్ 5వ వార్డ్ నుండి ఏకగ్రీవంగా ఎన్నికైన పెండెం శ్రీకాంత్ ముదిరాజును ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. రవికుమార్ 1 వార్డు తూడి అహల్య 2వ వార్డు బండి రాజు కుమార్.



3వ కనుకుంట్ల శ్రీనివాస్ 4వ పిట్టల నవీన్ 5 పెండెం శ్రీకాంత్ ఉపసర్పంచ్ 6వ రాయల సుస్మిత 7వ పిట్టల శారద 8వ కందుల వనిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నన్ను ఆదరించి మా పాలకవర్గాన్ని. ఏకగ్రీవం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు మా ఎన్నిక సహకరించిన గ్రామ పుర ప్రముఖులకు మహిళలకు సోదరిమణులకు నాయకులకు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకొని గ్రామాన్ని ఓదెల మండలంలోని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు అదేవిధంగా ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ తప్పకుండా గ్రామాన్ని ఆదర్శ ప్రాయంగా తీర్చిదిద్ది జిల్లాలోనే ఒక నెంబర్ వన్ గ్రామంగా అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పూర్వ ప్రముఖులు పలువురు పాల్గొన్నారు.

# 1064 టోల్ ఫ్రీ నెంబర్ తో అవినీతికి అడ్డుకట్ట

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి అవినీతి నిరోధక దినోత్సవం ను పురస్కరించుకొని విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు.ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు, ఆ హక్కును లంచంతో కొనవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలకు స్పష్టం చేశారు.

# గడువులోపే సీఎంఆర్ రైస్ అందించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రబీ సీజన్ సీఎంఆర్ రైస్ గడువులోగా అందించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైస్ మిల్లర్లకు సూచించారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎంఆర్ సరఫరాలో నాణ్యమైన బియ్యాన్ని గడువులోగా అందించాలని అన్నారు. నిబంధనల ప్రకారం రా రైస్, పాలిష్ రైస్ నాణ్యత లోపం వంటి సమస్యలు పరిష్కరించి ఎటువంటి సమస్యలు లేకుండా త్వరితగతిన సి.ఏం.ఆర్.ను గడువులోగా పూర్తి చేయుటకు ఎఫ్.సి.ఐ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్,ఎఫ్.సి.ఐ. డివిజనల్ మేనేజర్ రవి ప్రకాష్,మేనేజర్ ఎఫ్.సి.ఐ. క్వాలిటీ కంట్రోల్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**



కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు దాన్నాయక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్, డి.రాజయ్య, అమిరిశెట్టి తిరుపతి యండి అమీనొద్దీన్, పుచ్చు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి SGF హ్యాండ్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి SGF అండర్ 19 హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు. ఇంటర్ ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న ముగ్గురు విద్యార్థులు వి అఖిల, బి శ్రీజ, బి శ్రావణి అక్టోబర్ 15న జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో ఆల్‌ఫోర్స్ ఈ టెక్నో పాఠశాల జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 19 SGF పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర పోటీలకు ఎంపిక కావడం జరిగింది.రాష్ట్ర పోటీలు ఈనెల 12 నుండి 14 వరకు మహబూబ్నగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరఫున పాల్గొంటారు. వీరి ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు బైకనీ కొమురయ్య, మేకల సంజీవరావు విద్యార్థులను అభినందించడం జరిగింది.

# మంగేళలో సర్పంచ్ అభ్యర్థి చుంచు నరేందర్‌కు జన నీరాజనం

## - గతంలో సర్పంచ్‌గా చేసిన అభివృద్ధి వైపు ఆకర్షితులవుతున్న ఓటర్లు
## - ఉంగరం గుర్తుకు పెరుగుతున్న ఆదరణ

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలం మంగేళలో సర్పంచ్ అభ్యర్థి చుంచు నరేందర్‌కు జన నీరాజనం పలుకుతున్నారు. రేందర్ సతీమణి శారద తాజా మాజీ సర్పంచ్ కాగా గతంలో భర్త నరేందర్ సహకారంతో గ్రామాన్ని విశేష అభివృద్ధి చేసి చూపారు. వారి హయాంలో ఇంటింటికి సీసీ రోడ్ల నిర్మాణం, ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు, ప్రతి వీధిలో హైమాస్ లైట్‌లు ఏర్పాటు, సబ్ స్టేషన్ నుండి కమ్మునూరు వరకు మూడు కిలో మీటర్లు తారు రోడ్డు వేయించారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల కనెక్షన్, జిల్లాలోనే ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందుకున్నారు. గ్రామంలోని ప్రతి దేవాలయం వద్ద త్రాగునీటి కోసం బోరింగ్ ఏర్పాటు చేశారు. పురాతన శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం వరకు సిసి రోడ్డు నిర్మాణం, ప్రతి వీధిలో డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం నూతన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, 12 లక్షలతో వైకుంఠధామం ఏర్పాటు, గ్రామంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, క్రీడా



క్రీడాకారులను ప్రోత్సహించాలనే దృఢ సంకల్పంతో క్రికెట్ గ్రౌండ్ చదును చేయించారు. గ్రామపచ్చదనానికి పల్లె ప్రకృతి వనం నిర్మించడంతోపాటు హరితహారం ద్వారా చెట్లు పెంచారు. ఏర్పాటు ఎల్లమ్మ గుడికి బిల్లులు కోసం వేచి చూడకుండా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ సారి మంగేళ సర్పంచ్ స్థానం బిసి జనరల్ కు కేటాయించగా అదే ఇంటి నుండి చుంచు నరేందర్ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. సర్పంచ్ గా తనకు మరోసారి అవకాశం ఇస్తే గ్రామంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సహకారంతో ఫంక్షన్ హాల్ నిర్మాణం, బతుకమ్మ ఘాట్ నిర్మాణం, బస్టాండ్ నుండి పాత వాడ కొత్త గ్రామపంచాయతీ వరకు సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణం, రామలింగేశ్వర ఆలయం నుండి గోదావరి బ్రిడ్జి వరకు సిసి రోడ్డు, గోదావరి పుష్కర ఘాట్ నిర్మాణం, సబ్ స్టేషన్ నుండి కెనాల్ మీదుగా గూడెం వరకు బైపాస్ రోడ్డు, బస్టాండ్ నుండి కొత్త వాడవరకు రోడ్డు, రూపాయలు 35 లక్షలతో గ్రామ ప్రజలందరి సహకారంతో రామలింగేశ్వర ఆలయం అభివృద్ధి, గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తానని ప్రచారం చేస్తున్నారు. వివిధ కుల వృత్తులు చేసుకునే వారి వద్దకు నేరుగా వెళ్లి తనని గెలిపిస్తే గ్రామ రూపు రేఖలు మార్చివేసేలా అభివృద్ధి చేసి చూపిస్తా అని ఓటర్లకు వివరిస్తున్నారు. పని చేసే నాయకునికే పట్టం కట్టాలని డిసైడ్ అయిన ఓటర్లు చుంచు నరేందర్ కు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గ్రామ సర్పంచ్ గా గెలిపించుకుంటామన్న చర్చ గ్రామంలో కొనసాగుతుంది. ప్రస్తుతం జరుగుతున్న ప్రచారాన్ని చూస్తే చుంచు నరేందర్ గెలుపు నల్లేరు మీద నడకే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కిషోర బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

## - డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వెంకట రమణ

**సూర్య, హుజురాబాద్**

సమాజంలో ఉంటున్న కిశోర బాలికలు భవిష్యత్తు బాగు కోసం ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపు లో బాలుర పాఠశాలలో, పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలో స్నేహిత-2 కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట రమణ మాట్లాడుతూ విద్యను అభ్యసించే సమయంలో కిశోర బాలికలు పాఠశాలలో గాని ఇతర ప్రాంతాల్లో గాని వివిధ రకాల సమస్యలు ఎదుర్కొంటారని, వాటిపట్ల అవగాహన ఉండాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్



టచ్ అన్న విషయాలు స్పష్టంగా బాలికలకు అవగాహన ఉండాలని, ఎలాంటి సందర్భంలో బాలికల శరీరాన్ని తాకాలని ఎవరైనా చూసిన, మాటల ద్వారా ఇబ్బంది పెట్టిన ఆ విషయాన్ని 1098 కు ఫోన్ ద్వారా గాని పాఠశాలలో ఏర్పాటు చేసిన బాక్స్ లో చిట్టి వేయాలన్నారు. ఎలాంటి సమస్య ఉన్న తల్లికి తెలియజేయాలని ఆయన కోరారు. ఒంటరిగా ఉన్న సమయంలో అమ్మాయిలను శారీరకంగా కానీ మానసికంగా గాని ఇబ్బంది పెడితే మొదట ధైర్యంగా ఎదుర్కోవడానికి ప్రయత్నించాలని, కానీ పక్షంలో తల్లికి తెలియజేసి షీ టీంకు గాని తెలియజేయాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. మేజర్ కానీ అమ్మాయిలపై ఎవరైనా ఇబ్బందులు పెడితే వారిపై ఫోక్సో కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, హుజురాబాద్ సిడిపిఓ మరాఠీ సుగుణ, ఏఎస్ఐ కమల, వైద్యాధికారులు డాక్టర్ తులసీ దాస్,డాక్టర్ జరీనా,హెచ్ఎం తిరుమల, హెచ్ఈఓ విజయేందర్ రెడ్డి, సూపర్ వైజర్ రమ్య రెడ్డి, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



కాంగ్రెస్ అగ్రనేత, ప్రజాహిత నాయకురాలు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి రాజకీయ పునాది వేసిన సోనియా గాంధీ 78వ జన్మదినో త్సవాన్ని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అత్యంత ఘనంగా నిర్వహించింది. ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన మహా కేక్‌ను చొప్పందడి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్‌కుమార్, సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, యువజన నాయకులతో కలిసి కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు మాట్లాడుతూ సోనియా గాంధీ భారత రాజకీయాలకు చేసిన సేవలు మరపురానివని పేర్కొన్నారు. ఆమె నాయకత్వంలో తీసుకొచ్చిన న్యాయపరమైన, సామాజిక సంక్షేమ పథకాలు దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించాయని చెప్పారు. ముఖ్యంగా పేదల కోసం ఎన్ఆర్ఈజీఎ ఉపాధి హామీ చట్టం, ఆహార భద్రత చట్టం, సమాచార హక్కు చట్టం, పిల్లల విద్యా హక్కు చట్టం వంటి విప్లవాత్మక సంస్కరణలు అమలులోకి రావడానికి ప్రధాన కారణం సోనియా గాంధీ గారేనని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలు చేసిన ఉద్యమాన్ని అర్థం చేసుకుని, రాష్ట్ర నిర్మాణానికి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని తెలంగాణ ప్రజల హృదయా ల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న నేతగా ఆమెను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. రక్తదాన శిబిరాలు, పేదలకు పండ్ల పంపిణీ, మహిళా ఆశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు, దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని పలు కేంద్రాల్లో పార్టీ జెండా పాదయాత్రలు, ఫోటో ప్రదర్శనలు, సోనియా గాంధీ జీవిత విశేషాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వాహించారు.కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్, సేవాదళం, ఎస్ఎఫ్ఐ, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కరీంనగర్ అంతటా పండుగ వాతావరణం నెలకొంది.



# శాతవాహనలో దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ ఫుట్ బాల్ సెలక్షన్స్

**సూర్య కరీంనగర్**



శాతవాహన విశ్వ విద్యాలయ క్రీడా మైదానంలో సౌత్ జోన్ అంతర విశ్వ విద్యాలయ ఫుట్ బాల్ టోర్నమెంట్ జనవరి 5 నుండి 11 వరకు వోక్సన్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లొ జరగనుండగా శాతవాహనలోఎంపికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రమాకాంత్ మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దృఢత్వం పెరుగుతుందని దీనితో విద్యార్థుల ఆత్మ ధైర్యం పెరుగుతుందని దీని వల్ల విద్యార్థులు క్రీడా నైపుణ్యాలు పెంచుకొని బహుమతులు గెల్చుకొని విశ్వవిద్యాలయానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ నజీముద్దీన్ మునవర్ మాట్లాడుతూ క్రీడాకారులు విశ్వవిద్యాలయాలకి, తాము చదివిన విద్యాసంస్థలకు మంచి పేరును తీసుకురావాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డా. మనోజ్ కుమార్, పిడి విజయకుమార్, వివిధ కళాశాలల వ్యాయామ అధికారులు ఫుట్ బాల్ కోచ్‌లు దినేష్, శ్రీనాథ్, సాబీ, రషీద్ వివిధ కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకున్నీ పరామర్శించిన రసమయి

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం అలుగునూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంది అశోక్ రెడ్డి తల్లి కంది పుష్పలత ఇటీవల మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో పోరండ్ల సింగల్ విండో చైర్మన్ సింగిరెడ్డి సోమిరెడ్డి,టిఆర్ఎస్ మండల నాయకులు నాయిని వెంకట్ రెడ్డి, చల్ల మహేందర్, కంది లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**సూర్య,ఇల్లందకుంట**



రాబోయే ఎన్నికల నేపథ్యములో ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించడానికి, శాంతి భద్రతలను కాపాడేందుకు మంగళవారం పోలీసు విభాగం ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధులు, సున్నిత ప్రాంతాలలో పోలీసులు తమ సిబ్బందితో కలిసి పాదయాత్ర చేపట్టారు. ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కన్డక్ట్ (ఎంపీసీసీ) పూర్తిస్థాయిలో అమలులో ఉందని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలిపారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల భద్రత, ఎన్నికల శాంతి భద్రతల కోసం పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డివిజన్ ఏసిపి మాదవి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

# భోగంపాడు సర్పంచ్‌గా ఏలేటి నిర్మల ఏకగ్రీవం

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని భోగంపాడు గ్రామ సర్పంచ్‌గా ఏలేటి నిర్మల ఏకగ్రీవం అయినట్లు మండల ఎంపీడీవో రాజేశ్వరరావు తెలిపారు. సర్పంచ్ బరిలో ముగ్గురు నామినే షన్లు వేయగా గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని నిర్మలను ఏకగ్రీవం చేశారని వినికిడి. అలాగే మొత్తం ఎనిమిది వార్డులకు గాను ఏడు వార్డు సభ్యులు ఏకగ్రీవమైనట్లు తెలిపారు.

# స్వప్న గెలుపు ఖాయం అంటున్న పోతారం ఓటర్లు

**సూర్య - కథలాపూర్**



పోతారం గ్రామంలో ధర్మపురి స్వప్న-జలంధర్ గెలుపు ఖాయం అని ఓటర్లు అంటున్నారని, తమ గెలుపు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని గ్రామస్తులు అంటున్నారు. కత్తెర గుర్తు వోటు వేసి గెలిపిస్తామని గ్రామ ప్రజలు విశ్వసిస్తున్నరని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలు భర్త ధర్మపురి జలంధర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారని ఇపుడు కూడా మీకే ఓటు వేసి గేలిపిస్తామని అంటున్నారని అన్నారు. గ్రామంలో మిగిలిన పనులను అధికారులతో అంచనాలు రూపొందించి పూర్తి చేయిస్తానని హామి ఇచ్చారు.


### నీటిపారుదల శాఖ రాష్ట్ర అడ్హక్ కమిటీ కన్వీనర్‌గా

# సంగెం లక్ష్మణరావు నియామకం

### - టీఎన్జీవోల ఘన సన్మానం

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ జిల్లాకు చెందిన టీఎన్జీవో జిల్లా కార్య దర్శి, నీటిపారుదారుల శాఖ సూపరిండెంట్ సంగెం లక్ష్మణరావు నీటిపారుదల శాఖ రాష్ట్ర అడ్హక్ కమిటీ కన్వీనర్‌గా నియమితులై పదవిని స్వీకరించిన సందర్భంగా, టీఎన్జీవో జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. పెద్ద ఎత్తున సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి నాయకులు ఎదగడం గర్వకారణమని అన్నారు. గతంలో వ్యవస్థాపక అధ్యక్షులు మారం జగదీశ్వర్ చూపిన నాయ కత్వం స్థానంలో లక్ష్మణరావు గారికి అవకాశం దక్కడం జిల్లాకు గౌరవమని పేర్కొన్నారు. వారి క్రమశిక్షణ, సంఘనిబద్ధత, నిరహంకార వైఖరి, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చూపిన సమ ష్టి కృషి ఈ పదవికి అర్హుణ్ణి చేశాయని అభినం దించారు. ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, రాష్ట్ర కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ గారికి జిల్లా టీఎన్జీవో శాఖ ధన్యవాదాలు తెలిపింది. కరీంనగర్ నాయకులను తయారు చేసే నేలగా నిలుస్తుందని ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర, జిల్లా నాయకులు రాగి శ్రీని వాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, ఎడ్ల అరవింద్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, ఒంటేల రవీందర్ రెడ్డి, మారుపాక రాజేష్ భర ద్వాజ్, ఇరుమల్ల శారద, సునీత, రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి, పోలు కిషన్, నాగరాజు, కోమ్మెర శ్రీనివాస్ రెడ్డి, కామ సతీష్, పటేల్ లవ్ కుమా ర్, వెలిచాలా శ్రీనివాసరావు, కరుణాకర్, అజ్జార్ అలీ, శంకర్,జగన్ గౌడ్, కమలాకర్, శంషుద్దీన్, నారాయణ, పూర్ణచం దర్, రాజయ్య, విక్రమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.






### సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా

# "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్లోని తెలంగాణ చౌక వద్ద సోనియా గాంధీ జన్మదినోత్సవం పురస్కరించుకొని కాంగ్రె స్ పార్టీ సీనియర్ నాయకులు,వివిఎన్ఆర్ ఫౌండే షన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి రక్తదాన శిబిరాన్ని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం,మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేంద ర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజ లకలను సాకారం చేసినటువంటి మహానేత సోని యాగాంధీని మరియు వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తున్నదని కార్యకర్తల్లో విశ్వాసం నింపుతూ పార్టీకి పునర్ వైభవం తెచ్చేలా వారు కృషి చేస్తున్నారని కొనియాడారు.



కార్యక్రమ నిర్వాహకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నేడు దేశవ్యాప్తంగా సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలను చాలా గొప్పగా కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వహిస్తున్నారని, తెలంగాణ ప్రదాతగా సోనియా గాంధీ తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థా యిలో నిలిచిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ కోఆపరేటివ్ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి, కార్యదర్శి ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ ఆరేపల్లి మోహన్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కిం ఫహాద్, యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, ప్రశాం త్, రాహుల్, అనిల్, అజీమ్, వివిధ విభాగాల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఒక్కసారి "సర్పంచ్"గా అవకాశం ఇవ్వండి

- "సేవకురాలిగా" పని చేస్తా - "వెంకట్రావుపల్లి"ని "ఆదర్శ గ్రామం"గా తీర్చిదిద్దుతా
- వెంకట్రావుపల్లి సర్పంచ్ అభ్యర్థి "మార్కొండ కవిత నరసింహారెడ్డి"

**సూర్య, రామడుగు**





ఒక్కసారి సర్పంచ్‌గా గెలిపించిఅవకాశం ఇవ్వండి. సేవకురా లిగా పని చేస్తానని రామడుగు మండ లం వెంకట్రావుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మార్కొండ కవిత నరసింహారెడ్డి అన్నారు. ఈ సంద ర్భంగా మంగళవారం సూర్య ప్రతినిధితో ఆమె మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు వీధిలైట్లు ఇంటింటికి మంచి నీటి సౌకర్యంతో పాటు గ్రామంలో మౌలిక వసతులు అన్ని కల్పిస్తానని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. వృద్ధులకు పింఛన్లు ప్రభుత్వం నుండి అందే పలు రకాల సంక్షేమ పథకాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మంగళవారం సర్పంచ్ ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో గ్రామంలో మార్కొండ కవితఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలోని మహిళలు యువకులు వృద్ధులు గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దల సహకారంతో సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి కరీంనగర్ జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలకు స్థానికంగా అందుబా టులో ఉండి అను నిత్యం సేవలు అందిస్తానని అన్నారు.

## "సర్పంచ్"గా అవకాశం ఇవ్వండి

- "సేవకుడిగా" పని చేస్తా - "వెలిచాల"ను "ఆదర్శ గ్రామం"గా తీర్చిదిద్దుతా
- వెలిచాల సర్పంచ్ అభ్యర్థి "వీర్ల నర్సింగరావు"

**సూర్య, రామడుగు**



సర్పంచ్‌గా గెలిపించి అవకాశం ఇవ్వండి. సేవకుడిగా పని చేస్తానని రామడుగు మండలం వెలిచాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి వీర్ల నర్సింగరావుఅన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు వీధిలైట్లు ఇంటింటికి మంచి నీటి సౌకర్యంతో పాటు గ్రామంలో మౌలిక వసతులు అన్ని కల్పిస్తానని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. వృద్ధులకు పింఛన్లు ప్రభుత్వం నుండి అందే పలు రకాల సంక్షేమ పథకాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మంగళవారం సర్పంచ్ ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో గ్రామంలో నర్సింగరావు ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలోని మహిళలు యువకులు వృద్ధులు గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దల సహకారంతో సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి కరీంనగర్ జిల్లాలోనే ఆదర్శ గ్రామంగాఅభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గెలిచిన వెంటనే బస్సు సౌకర్యం కూడా కల్పిస్తానని అన్నారు. తమ గ్రామానికి అనుబంధంగా ఉన్న గుడిబెలుగులపల్లిని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలకు స్థానికంగా అందు బాటులో ఉండి అను నిత్యం సేవలు అందిస్తానని అన్నారు.

## "ఓటే భవితకు బాట" ఆడియో సీడీ విడుదల చేసిన కలెక్టర్

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కంసాని ఉదయ ప్రకృతి ప్రకాష్ నిర్మించిన ఓటే భవితకు బాట ఆడియో సిడిని కరీంనగర్ జిల్లా కలెక్ట ర్ కార్యాలయంలో జిల్లా కలె క్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధాన మైనదని, ప్రజల చేతిలో ఆయుధమైని అన్నారు. ఈ పాటలను రచించిన తెలంగాణ సాంస్కృతి సారధి పాటల రచయిత ప్రకృతి ప్రకాష్ ఆలపించిన కంసాని ఉదయ, ప్రకృతి ప్రకాష్‌ను అభినందించారు.

## మల్లన్నపల్లికి రికార్డు...

- రెండోసారి ఏకగ్రీవ సర్పంచ్...!

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం పరిధిలోని మల్లన్నపల్లి గ్రామ పంచాయతీ హుజురాబాద్ డివిజన్ స్థాయిలో చరిత్ర సృష్టించింది. ఈ గ్రామానికి కలకొండ సరోజన-మధుకర్ రెడ్డి రెండోసారి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హుజురాబాద్ డివి జన్ పరిధిలో ఏకగ్రీవమైన ఏకైక గ్రామ పంచాయతీగా మల్లన్నపల్లి నిల వడం విశేషం. సర్పంచ్ పదవితో పాటు, ఈ గ్రామ పంచాయతీలోని ఐదు వార్డులు కూడా ఏకగ్రీవం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కొత్తగా ఏర్పడిన ఈ గ్రామ పంచాయతీకి సరోజన రెండో సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గమనార్హం. ఈ సందర్భంగా సర్పంచ్ సరోజన-మధుకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంపూర్ణ సహకారం వల్లే ఈ ఏకగ్రీవం సాధ్యమైందని,గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం తోడుగా ఉం టుందని పేర్కొంటూ గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏకగ్రీవ ఎన్నికల కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వండి

- కాంగ్రెస్ సర్కార్ సర్పంచ్ లకు పెద్దపీట వేస్తుంది
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- గ్రామాల్లో సుడా చైర్మన్ సుడిగాలి పర్యటన

**సూర్య, కరీంనగర్**



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థు లను ప్రజలు ఎన్నుకోవాలని, గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కారు కట్టు బడి ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీం నగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లోని 10 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బల పరిచిన అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి ప్రభుత్వ పథకాలను ప్రజ లకు వివరించారు. గత బిఆర్ఎస్ సర్కార్ సర్పంచులను అవమానించిందని, నిధులు ఇవ్వకుండా విధులు నిర్వర్తించకుండా మోసం చేసిందని సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్‌లకు పెద్దపీట వేస్తుందని, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు సుడా తరఫున గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని తెలిపారు. బిఆర్ఎస్ బల పరుస్తున్న అభ్యర్థులను నమ్మొద్దని, రెండేళ్ల ప్రజాపాలన చూసి కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రజలు నిలబడాలని ఆయన కోరారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డితో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షు లు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడు కలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ దేశం, తెలంగాణ కోసం ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, పట్టణ అధ్యక్షురాలు పుష్పలత, మండల మహిళ అధ్యక్షురాలు రాధ, హనుమాన్ దేవస్థాన చైర్మన్ కొలిపాక శంకర్, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొదటి దశ గ్రామపంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం

## - రాజన్న సిరిసిల్ల జిల్లాలో 76 గ్రామపంచాయతీలు, 521 వార్డుల్లో ఎన్నికలు

## -18 రకాల గుర్తింపు కార్డులతో ఓటు హక్కు వినియోగించుకోవచ్చు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి దశ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. ఈ నెల 11వ తేదీన బుధవారం 76 గ్రామ పంచాయతీలు, 521 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా యంత్రాంగం సన్నద్ధమైంది.

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ మండలాల్లో మొదటి ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్నారు. చందుర్తి మండలంలో 13,445 మంది పురుషులు, 14,649 మహిళలు మొత్తం 28,094, కోనరావుపేట మండలంలో 17,180 మంది పురుషులు, 18,045 మహిళలు మొత్తం 35,225, రుద్రంగి మండలంలో 6,454 మంది పురుషులు, 7,208 మహిళలు, ఇతరులు ముగ్గురు.. మొత్తం 13,665, వేములవాడ అర్బన్ మండలంలో 8,953 మంది పురుషులు, 9,523 మహిళలు, ఇతరులు 16 మంది కలిసి మొత్తం 18,492, వేములవాడ రూరల్ మండలంలో 9,020 మంది పురుషులు, 9,805 మహిళలు మొత్తం 18,825 ఓటర్లు ఉన్నారు.




**- మొత్తం పోలింగ్ కేంద్రాలు**

మొదటి ఫేజ్ ఎన్నికలలో భాగంగా కోనరావుపేట, రుద్రంగి, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ మండలాల్లోని మొత్తం 76 గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలకు, 521 వార్డుల్లో 521 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల విధుల్లో పీఓలు 898 మంది, ఓపీఓలు 1,135 మంది ఉన్నారు.

**- 18 రకాల గుర్తింపు కార్డులతో ఓటు హక్కు వినియోగించుకోవచ్చు**

ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ క్రింద చూపిన 18 ప్రత్యామ్నాయ ఫోటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఆధార్, భారతీయ పాస్ పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్ బుక్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్‌పిఐ) కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా(%=+×%) జారీ చేసిన స్మార్ట్ కార్డు, శాసనసభ, శాసనమండలి జారీ చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అధికారిక గుర్తింపు కార్డులు, ఫోటోతో కూడిన స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపు కార్డు, లోక్ సభ, రాజ్యసభ జారీ చేసిన ఎంపీ గుర్తింపు కార్డు, ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందు జారీ చేసిన ఫోటోలతో కూడిన ఉపాధి హామీ జాబ్ కార్డు, కేంద్ర కార్మికశాఖ జారీచేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్, రేషన్ కార్డు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ధ్రువపత్రాలు, పెన్షన్ పత్రాలు, ఆయుధాల లైసెన్స్, దివ్యాంగ ధృవీకరణ పత్రం, పట్టాదారు పాస్ బుక్.

# తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు

## - నేటి సాయంత్రం 5 గంటలకు ప్రచారం బంద్

## - ఐదు మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు - మద్యం దుకాణాలు మూసివేత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లాలో ఈనెల 11వ తేదీన (గురువారం) జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల ప్రచారంపై అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. తొలి విడత ఎన్నికలు జరిగే చొప్పదండి, గంగాధర, రామడుగు, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి అనే ఐదు మండలాల పరిధిలో నేటి సాయంత్రం 5:00 గంటల (17:00 hrs) వరకు మాత్రమే అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముగించాలని స్పష్టం చేశారు. ఆ తర్వాత బహిరంగ ప్రచారానికి అనుమతి ఉండదు. ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే ఈ ఐదు మండలాల్లో నిషేధాజ్ఞలు మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి (Sec 163 BNSS) అమలులోకి వస్తాయి. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధం.సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ మరియు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. పోలింగ్ డిసెంబర్ 11వ తేదీ, గురువారం ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు




నిర్వహించబడుతుంది. పోలింగ్ ముగిసిన అనంతరం, అదే రోజు (డిసెంబర్ 11నాడు) సాయంత్రం ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి జరుగుతుంది.

# అవినీతిని నిర్మూలిద్దాం- దేశాన్ని అభివృద్ధి చేద్దాం

## - అవినీతి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

## - 1064 టోల్ ఫ్రీ నెంబర్ తో అవినీతికి అడ్డుకట్ట - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల అర్బన్**

1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి అవినీతి నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. ఉద్యోగస్తులు నిబద్ధతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, రద్దీ ప్రాంతాల్లో వీటిని అంటించి ప్రజల్ని చైతన్యవంతం చేయాలని సూచించారు.ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు, ఆ హక్కును లంచంతో కొనవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన



అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రజలకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, బి. రాజ గౌడ్, ఆర్డీఓ మధు సూదన్, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా

# 5 గురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం

## - కరీంనగర్ రూరల్ డివిజన్‌లోని 5 మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 11, 2025న జరగ నున్న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతిభద్రతల పరిరక్షణ ఎన్నికల ప్రశాంత నిర్వహణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ శ్రీ గౌస్ ఆలం, ఐ.పి.ఎస్. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(BNSS) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, రామడుగు మండలాల పరిధిలో ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఈ మండలాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం లేదా సమావేశం కావడం పూర్తిగా నిషేధించబడింది.ఈ ఉత్తర్వులు 09-12-2025 మంగళవారం సాయంత్రం 5:00 గంటల (17:00 hrs) నుండి తేదీ: 11-12-2025 గురువారం రాత్రి 11:59 గంటల (23:59 hrs) వరకు అమలులో ఉంటాయి.ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం హెచ్చగారించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



# అవినీతి రహిత సమాజమే మనందరి లక్ష్యం

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అవినీతి రహిత సమాజం మనందరి లక్ష్యమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.అవినీతి వ్యతిరేక దినోత్సవ పోస్టర్ను ఆవిష్కరించారు. అవినీతిని నిరోధిస్తామని అధికారులు, ఉద్యోగులు కలెక్టర్ తో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవినీతి నిర్మూలనలో విద్యార్థి, యువత పాత్ర చాలా కీలకమని అన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తమ కర్తవ్యాన్ని బాధ్యతా యుతంగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఏసీబీ డి.ఎస్.పి విజయ్ కుమార్, ఇన్స్ స్పెక్టర్ కృష్ణ కుమార్, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్ల కుప్పతో నిండు ప్రాణం బలి...

## - వల్భాపూర్‌లో విషాదం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో చోటుచేసుకున్న ఓ విషాద ఘటనలో, రోడ్డుపై పోసిన వడ్ల కుప్పం కారణంగా ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఘటన వివరాల ప్రకారం.... సోమవారం రాత్రి వల్భాపూర్ గ్రామానికి చెందిన బావు శ్రీనివాస్ (35) తన పొలం పనులు ముగించుకుని సాయంత్రం వేళ తిరిగి వస్తున్నాడు. రాత్రి వేళ కావడంతో రోడ్డుపై పోసి ఉన్న వడ్ల కుప్పను ఆయన సరిగా గమనించలేకపోయాడు. వడ్ల కుప్ప అడ్డురావడంతో ఆయన నడుపుతున్న బండి అదుపు తప్పి కిందపడింది. ఈ ప్రమాదంలో శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ?ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి శ్రీనివాస్‌ను 108 వాహనంలో జమ్మికుంటలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మంగళవారం మృతి చెందారు.ఈ ఘటన గ్రామంలో విషాద ఛాయలు అలుముకునేలా చేసింది. రోడ్డు భద్రతపై, ముఖ్యంగా రాత్రి వేళల్లో, రహదారులపై పంటలను ఆరబోయడం, పోగు చేయడం వల్ల కలిగే ప్రమాదాలపై ఈ ఘటన మరోసారి హెచ్చరికగా నిలుస్తోంది. ?ఈ ప్రమాదంపై ఎస్ఐ ఆవుల తిరుపతి కేసు నమోదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.

# సర్పంచిగా గెలిపించండి, గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

## - సుందరగిరి సర్పంచ్ అభ్యర్థి జంగ వెంకటరమణారెడ్డి -శిరీష

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో సర్పంచిగా బరిలో ఉన్న జంగ వెంకటరమణారెడ్డి -శిరీష, సర్పంచిగా బారి మెజారిటీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి జంగ శిరీష కోరారు. సుందరగిరి గ్రామపంచాయతీని మోడల్ గ్రామపంచాయతీగా తీర్చి దిద్దుతానని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో నా భర్త జంగా వెంకటరమణారెడ్డి సుందరగిరి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ చైర్మన్ గా ఉండి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపించారు. ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దారు. ఇప్పుడు చిగురుమామిడి మండలంలో సింగిల్విండో చైర్మన్ గా ఉండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడు తున్నారని, నన్ను సుందరగిరి గ్రామ సర్పంచిగా గెలిపిస్తే సంక్షేమ పథకాలు మంజూరు చేయించి, సాగునీటి బావులు, గ్రామంలో ప్రతి వీధికి సిసి రోడ్లు, సీసీ కెమెరాలు, పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణము పూర్తి చేసి,ప్రతి ఇంటికి ఉచిత నల్ల కనె క్షన్ త్రాగునీరు అందిస్తామని మన గ్రామ పంచాయతీలో ప్రైమరీ ఆరోగ్య కేంద్రము కొత్త భవనంకు ఏర్పాటు చేస్తామని, ఇతర మౌలిక వసతులు కల్పిస్తామని,




సంక్షేమ పథకాలను మంజూరు చేయించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రతి నెల ఒకటో తారీకు నుండి 12వ తారీకు వరకు ప్రతిరోజు ప్రతివార్డు తిరిగి ఒక్కొక్క వార్డులో ప్రజలకు ఏమి కావాలో అడిగి తెలుసుకుని అభివృద్ధి పనులు చేపిస్తానని హామీ ఇచ్చారు.ఎంపీ,ఎమ్మెల్యే నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని అగ్ర పతంలో నిలబెడుతున్నని అన్నారు. ఈ గ్రామంలో ప్రతి వార్డులో వీధి లైట్లు ఏర్పాటు చేస్తానని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మెరుగైన విద్య బోధన కృషి చేస్తానన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సేవలు మెరుగుపరుస్తానన్నారు. ప్రతి అంగన్వాడి సెంటర్ కు కొత్త భవనము ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం కాకుండా గ్రామ సభలో నిధులు ఖర్చుల వివరాలు చూపిస్తామన్నారు. రాజకీయాలకి అతీతంగా ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రభుత్వ పథకాలను అర్హులు అయిన వారికి నేరుగా అందే విధంగా కృషి చేస్తానన్నారు. క్రీడ మైదానము చదును చేసి పూర్తి అంగులతో బాగు చేయిస్తాన్నానరు. అవసరం ఉన్నచోట కొత్త డ్రైనేజీ నిర్మాణం చేపిస్తామని మహిళా కుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణములో ఎలాంటి అవకతవకలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు మంత్రుల సహాయ సహకారంతో గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేపిస్తామన్నారు.ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి జంగా వెంకట రమణారెడ్డి-శిరీష గ్రామపంచాయతీ ఓటర్లను అభ్యర్థించారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విజయ్ దివస్ వేడుకలు

**సూర్య, కరీంనగర్**



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ పిలుపు మేరకు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశానుసారం నగర బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో విజయ్ దివస్ వేడుకలను నేడు తెలంగాణ చౌక్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావులు హాజరై తెలంగాణ తల్లిచిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గులాబీ రంగుకల గాలి బెల్లున్ లను గాలిలోకి వదిలారు. అనంతరం కోర్టు చౌరస్తాలో గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు,బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నగర బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగర బిఆర్ఎస్వి అధ్యక్షులు బొంకురి మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైన్స్ ను తరలించాలని రాస్తారోకో

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని అక్కడి నుండి తరలించాలని స్థానికులు జమ్మికుంట కరీంనగర్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు ఈ ఏడాది కొత్తగా మద్యం లైసెన్స్ పొందిన వ్యాపారి వీణవంక రోడ్డులో డిగ్రీ కళాశాల సమీపంలో కృష్ణ వైన్స్ పేరిట మద్యం దుకాణాన్ని డిసెంబర్ ఒకటిన ప్రారంభించారు పలు పాఠశాలలు కళాశాలలు దేవాలయాలు సమీపంలో ఉండగా ఈ ప్రాంతంలో మద్యం దుకాణం అనుమతి ఇవ్వకూడదని ఈ ప్రాంత మహిళలు ఎక్సైజ్ అధికారులకు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోకపోవడంతో యజమానులు మద్యం దుకాణం ఏర్పాటు చేసుకున్నారు నివాస ప్రాంతం కావడం విద్యార్థులకు మహిళలకు భక్తులకు ఇబ్బందులు కలుగుతాయని తక్షణమే వైన్స్ అక్కడ నుండి తరలించాలని మంగళవారం రాస్తారోకో నిర్వహించారు కాగా సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారి డిమాండ్ ను అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం అని చెప్పి ఆందోళన విరమింప చేశారు

# బాయిల్డ్ మిల్లు అవకతవకలపై విచారణ జరపాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**సూర్య జమ్మికుంట**



రైతుల నుంచి ధాన్యం సేకరణ విషయంలో జమ్మికుంట సప్తగిరి మిల్లులో చేస్తున్న నిలువు దోపిడీ, అవకతవకలపై ఉన్నతస్థాయిలో విచారణ జరపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం జమ్మికుంట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పంజాల శ్రీనివాస్ మాట్లాడారు. . వారికి కేటాయించిన ఐకెపి ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యంలో తేమ, తాలు, తప్ప వంటి లోటు పాట్లను ఆసరాగా చేసుకుంటూ రైతులను తీవ్రంగా దోపిడీ చేశారని పేర్కొన్నారు. సదరు సప్తగిరి ఇండస్ట్రీస్ మిల్లులో ఐకెపి కేటాయించిన ధాన్యానికి, మిల్లు ద్వారా చూపించిన ట్రక్ షీట్ లో భారీగా వ్యత్యాసం చూపిస్తూ రైతులను నిలువు దోపిడీ చేశారని తెలిపారు. ఒక్కో రైతుల నుంచి 10,20 30 ఇలా క్వింటాళ్ల కొద్ది వ్యత్యాసం చూపించి సదరు మిల్లు వ్యాపారి భారీ దోపిడీకి పాల్పడ్డారని పేర్కొన్నారు. గతం లో మరాడించి ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని సకాలంలో ఇవ్వకున్నా చర్యలు కానరాలేదు. కోట్లాది రూపాయలలో బ్యాంకు గ్యారంటీలు చెల్లిస్తూ రైతులను నిలువు దోపిడీ దందా కొనసాగిస్తున్నారని అన్నారు. అందుకు కొంత మంది అధికారులు సైతం మద్దతిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జమ్మికుంట మండల కార్యదర్శి గజ్జి ఐలయ్య, వీణవంక మండల కార్యదర్శి రాంగోపాల్, సమ్మయ్య పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి సహకారం అందజేస్తాం

## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్యగంగాధర**



గంగాధర గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందజేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారు. మంగళవారం గంగాధరలో సర్పంచు అభ్యర్థి పడాల భాగ్యలక్ష్మి రాజన్న కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో పెండింగ్లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సహకారం అందజేస్తామన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామన్నారు. సర్పంచ్, ఎంపీటీసీగా, ఎంపీటీసీగా రెండుసార్లు ఓడిపోయిన పడాల భాగ్యలక్ష్మి రాజన్నకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. అధికార పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అవినీతి నిర్మూలనలో యువత పాత్ర కీలకం


**సూర్య కరీంనగర్ టౌన్**




స్థానిక వివేకానంద డిగ్రీ, పిజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవినీతి రహిత దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి నిర్మూలనలో యువత పాత్ర చాలా కీలకమైనదని,దానిని ఏ రూపంలో ఉన్న ప్రతిఘటించాలని విద్యార్థులకు సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధనపురి సాగర్ మాట్లాడుతూ యాంటీ కరప్షన్ బ్యూరో (ACB) టోల్ ఫ్రీ నెంబర్ 1064 గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిప ల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, ఏ సి ఓ బి. సంపత్ కుమార్ ఏవో బి. శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు ధనపురి సాగర్, నాంపల్లి శ్రీనివాస్, విభాగఅదిపతులు డా. గోపీ కృష్ణ, డా. అబ్దుల్ సలీం, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన వెంకట్రావు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో తూముల వెంకట్రావు మంగళవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. బిజెపి ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి చేయడానికి బిజెపి లో చేరానని వెంకట్రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాముల కుమార్, ప్రధాన కార్యదర్శి పారిపెల్లి కొండాల్ రెడ్డి, ఇనకొండ తిరుపతి రెడ్డి, సింగిరాల రామరాజు, ఎడవెల్లి మల్లారెడ్డి, అల్లి శివ, చంద్ర, గిరి, రావుల పున్నం చందర్ పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ దేశం, తెలంగాణ కోసం ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, పట్టణ అధ్యక్షురాలు పుష్పలత, మండల మహిళ అధ్యక్షురాలు రాధ, హనుమాన్ దేవస్థాన చైర్మన్ కొలిపాక శంకర్, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఎం సురక్ష బీమాపై వినూత్న ప్రచారం

**సూర్య జమ్మికుంట**

ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఓ యువకుడు వినూత్నంగా ప్రచారం చేశాడు జమ్మికుంటకు చెందిన సమ్మెట అచ్యుత్ జమ్మికుంట నుండి వారణాసి వరకు బైక్ పై 1125 కిలోమీటర్లు ప్రయాణిస్తూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పై దారి పొడుగునా ప్రచారం జరిపాడు 20 రూపాయలకి 2లక్షలు ప్రమాద బీమా పై అవగాహన కల్పించాడు అచ్యుత్ జమ్మికుంట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్ సర్వీస్ ఏజెంట్ గా పనిచేస్తున్నాడు ప్రయాణం లో మహా రాష్ట్ర మధ్య ప్రదేశ్ మీదుగా వారణాసి వరకు లారీ ఆటో బస్ బైక్ డ్రైవర్ లు అందరికి అవగాహన కల్పించారు ఇటువంటి ఇన్సూరెన్స్ ఒకటి ఉంది అని డ్రైవర్స్ కి తెలీదు అని తాము తప్పకుండా ఈ ప్రమాద బీమా చేసుకుంటాము వారు అయన కు తెలిపారు ఈ ప్రయాణానికి సహకరించిన యూనియన్ బ్యాంక్ బ్యాంకు సిబ్బందికి మేనేజర్ దొరస్వామి నాయక్ కు అచ్యుత్ ధన్యవాదాలు తెలిపారు



# ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై కఠిన చర్యలు

## - కరీంనగర్ పోలీసు కమీషనర్ సీపీ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వ్యక్తులు లేదా పార్టీల ప్రతినిధులపై చట్ట ప్రకారం కఠినమైన కేసులు నమోదు చేయాలని అధికారులకు, కరీంనగర్ పోలీసు కమీషనర్ సీపీ గౌష్ ఆలం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రలోభాలు, బెదిరింపులు లేదా హింసాత్మక చర్యలకు పాల్పడే వారిపై ఏమాత్రం ఉపేక్ష చూపకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, తద్వారా ఎన్నికలు నిష్పక్షపాతంగా మరియు శాంతియుత వాతావరణంలో జరిగేలా చూడాలని సీపీ గౌష్ ఆలం అధికారులను గట్టిగా ఆదేశించారు. కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు పాల్పడిన పలువురిపై ఆయా పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నామని సీపీ తెలిపారు



**- చర్చిలో ప్రచారం - సర్పంచ్ అభ్యర్థిపై కేసు నమోదు**

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ మతపరమైన ప్రదేశంలో ప్రచారం నిర్వహించినందుకు గాను ఒక గ్రామ పంచాయతీ ఎన్నికల అభ్యర్థిపై కేసు నమోదైంది. గంగాధర మండలం, గంగాధర గ్రామంలో ఈ సంఘటన జరిగింది. గంగాధర తహసీల్దార్, ఎంసీసీ నోడల్ ఆఫీసర్ అయిన అంబాటి రజిత ఫిర్యాదు మేరకు 07-12-2025న కేసు నమోదు చేశారు.?గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోటీ చేస్తున్న అభ్యర్థి చిరుత మంగ (భర్త: రమేష్), చర్చిలో సమావేశం నిర్వహించి, తన గుర్తు 'ఉంగరం' చూపిస్తూ ఓట్లు అభ్యర్థించడం ద్వారా ఆరాధనా స్థలాల వద్ద ప్రచారం చేయరాదనే నియమాన్ని ఉల్లంఘించినట్లు ఫిర్యాదులో పేర్కొనబడింది. నిందితురాలిపై తదుపరి చర్యల నిమిత్తం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**- ఎన్నికల కరపత్రంలో పేరు దుర్వినియోగం: వార్డు అభ్యర్థిపై కేసు**

ఎన్నికల ప్రచారం కోసం ముద్రించిన కరపత్రంలో, ఒక వ్యక్తి అనుమతి లేకుండా అతని పేరును 'ప్రచురణ కర్త'గా ముద్రించినందుకు గాను ఒక వార్డు అభ్యర్థిపై కేసు నమోదైంది.?రామడుగు గ్రామంలో ఈ సంఘటన జరిగింది. అదే గ్రామానికి చెందిన పూరెళ్ల మధుకర్ ఫిర్యాదు మేరకు 06-12-2025న కేసు నమోదు చేశారు. 8వ వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్న అభ్యర్థి సైళ్ల బీరయ్య (40 సం.ఎ) తన ఎన్నికల కరపత్రాల్లో ఫిర్యాదుదారు అనుమతి లేకుండా అతని పేరును ప్రచురించి, వాటిని గ్రామంలో పంపిణీ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**- భారీగా అక్రమ మద్యం పట్టివేత**

**సర్పంచ్ అభ్యర్థి భర్త సహా ఇద్దరి? పై కేసు నమోదు**

స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు తరలిస్తున్న భారీ అక్రమ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.?చొప్పదండి మండలంలోని అర్నకొండ గ్రామం శివారులో 08-12-2025న సాయంత్రం 6:00 గంటలకు పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో తమ్మిడి కనకరాజు (%ూ%-1), గోల్కొండ మధుకర్ (%ూ%-2) మోటార్ సైకిల్‌పై తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నారు. పట్టుబడిన కనకరాజు భార్య అర్నకొండ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, ఎన్నికల్లో గెలవడం కోసం ఓటర్లకు పంపిణీ చేయడానికి ఈ మద్యాన్ని తరలిస్తున్నట్లు నిందితుడు ఒప్పుకున్నాడు.?వారి వద్ద నుండి రూ. 49,920/- విలువ చేసే రాయల్ స్టాగ్, ఎం.సి. విస్కీ, ఇంపీరియల్ బ్లూ బ్రాండ్‌లకు చెందిన మొత్తం 43.560 లీటర్ల మద్యాన్ని, మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.

**- నకిలీ బ్యాలెట్ పత్రాల పంపిణీ: సర్పంచ్ అభ్యర్థితో సహా నలుగురిపై కేసు**

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ నకిలీ నమూనా బ్యాలెట్ పత్రాలను ముద్రించి పంపిణీ చేసినందుకు గాను, సర్పంచ్ అభ్యర్థితో సహా నలుగురిపై కేసు నమోదైంది. మానకొండూరు మండలం, చెంజర్ల గ్రామంలో ఈ ఘటన వెలుగు చూసింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ ఆఫీసర్ ఫిర్యాదు మేరకు 08-12-2025న కేసు నమోదు చేశారు. కత్తెర గుర్తుకు పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి గడ్డి రేణుక (A-1), గడ్డి గణేష్ (A-2), ఆదిత్య (A-3)తో పాటు కరీంనగర్‌లోని లక్ష్మీ సాయి ప్రింటర్స్ యజమాని (A-4) నకిలీ బ్యాలెట్ పత్రాలను ముద్రించారు.?వారు ఉద్దేశపూర్వకంగా ఫుట్‌బాల్ గుర్తు అభ్యర్థి (గోల్లేన కనుకవ్వ) సీరియల్ నంబర్‌ను తప్పుగా ముద్రించి, NOTA స్థానంలో సరైన సీరియల్ నంబర్‌ను ఉంచడం ద్వారా ఓటర్లను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించినట్లు అధికారులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

**- ఓటర్లకు మద్యం పంపిణీ: వార్డు అభ్యర్థితో సహా ఇద్దరిపై కేసు నమోదు**

స్థానిక సంస్థల ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మద్యం పంపిణీ చేస్తున్న వార్డు అభ్యర్థితో సహా ఇద్దరిని కరీంనగర్ పోలీసులు పట్టుకున్నారు.?08-12-2025న రాత్రి 8:00 గంటలకు చెర్లభూత్‌కూర్ గ్రామంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు దాడులు నిర్వహించారు. వార్డు నెం.2 అభ్యర్థి జాడ అంజయ్య (40) అతని స్నేహితుడు చిట్కూరి మల్లేష్ (38) ఓటర్లకు మద్యం బాటిళ్లను పంచుతుండగా పట్టుబడ్డారు.?వారి వద్ద నుండి రాయల్ ఛాలెంజ్, ఇంపీరియల్ బ్లూ బ్రాండ్‌లకు చెందిన మొత్తం 8 మద్యం బాటిళ్లు (3.750 లీటర్లు) స్వాధీనం చేసుకున్నారు, వీటి విలువ సుమారు రూ. 4,125/-గా ఉంది. ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఉల్లంఘించినందుకు వారిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని సీపీ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో పూజా%-%అర్చనలు జరిపి అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పెద్ది కుమార్ మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అచంచల నిబద్ధతతో చేసిన కృషి అపారమని, ఆమె సంకల్పంతోనే కోట్లాది ప్రజల కల నిజమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వంగ రామకృష్ణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది శివకుమార్, మంకు ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మీచరాజయ్య, బండి మల్లయ్య, మరి వీరారెడ్డి, మూడేళ్ల రమేష్, ధర్మకర్తలు గుడిషాల పరమేశ్వర్, గోలి కిరణ్, కురిమిళ్ళ చిరంజీవి సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, కేటీకే తిరుపతిరెడ్డి, బుర్ర రమేష్, సరిముల సదానందం, మారెపల్లి వేణు, మారేపల్లి వంశీ, రేణిగుంట రవీందర్, రావుల



రాజబాబు, భోగం రాజేందర్, దాసరి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుంగూరులో దూసుకుపోతున్న రాజగోపాల్ రావ్

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలం తుంగూరులో సర్పంచ్ అభ్యర్థి అర్షకోట రాజ గోపాల్ రావు ప్రచారంలో వినూత్నంగా దూసుకుపోతు న్నారు. వాడ వాడలా తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. గతంలో సర్పంచ్ గా, ఎంపిటిసిగా తాను చేసిన అభివృద్ధిని చూసి మరోసారి తనకు అవకాశం కల్పించాలని కోరారు. కాగా అర్షకోట రాజ గోపాల్ రావుకు గ్రామంలో జనం నీరాజనం పలుకుతున్నారు. వారి గెలుపు కోసం యువత, గ్రామ పెద్దలు స్వచ్ఛందంగా పని చేస్తున్నట్టు తెలుస్తుంది.



## సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్టులు పెట్టకూడదు.

### - ఎస్సై రమేష్.

**సూర్య ఓదెల**

గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు నేపథ్యంలో.... రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ హెచ్చరించారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీలు, ఆరు ఆమ్లెట్ విలేజ్ పరిధిలోని ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు, యువత ఈ విషయాన్ని గమనించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని వారు అన్నారు .పోత్కపల్లి మండలంలోని అన్ని గ్రామాల వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, ఎక్స్ లలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టవద్దని సూచించారు. రాజకీయపరమైన వ్యాఖ్యలు చేసిన కించపరిచేలా మాట్లాడిన రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని ఉల్లంఘించిన చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని అన్నారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

**సూర్య ధర్మపురి:**

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ధర్మపురి మండలంలోని నాగారంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగరం గ్రామానికి చెందిన మేడిశెట్టి తిరుపతి (38) కూలీ పనులు చేస్తుంటాడు. గత ఐదు సంవత్సరాల నుంచి తిరుపతి మానస కంగా బాధపడుతుండేవాడు. చలికాలం రాగానే పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ తిరుగుతూ అరుస్తూ ఉంటాడు. గతంలో మూడుసార్లు ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడని తెలిపారు. మంగళవారం పిచ్చిపిచ్చిగా ప్రవర్తించి ఇంట్లో నుంచి బయటికి వెళ్లి నాగారం శివారులోని డంపింగ్ యార్డ్ నందు నైలాన్ తాడు తో ఇనుప పైప్(దూలం) కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తిరుపతికి మానసిక స్థితి బాగా లేనందున జీవితం పై విరక్తి చెంది ఉరివేసుకొని చనిపోయాడని వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఉపాధ్యాయులకు స్పెషల్ క్యాజవల్ లీవ్ ఇవ్వాలి

### - పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలో మూడు విడుత లలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోస్టల్ ఓటు వేసే ప్రత్యక్ష ఓటు వేసే ఉపాధ్యాయులకు స్పెషల్ క్యాజవల్ లీవ్ మంజూరు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్ కి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా ఎన్నికల విధులలో పాల్గొన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నికల అనంతరం డిసెంబర్ 12 ,15, 18 తేదీలను ఆన్ డ్యూటీలుగా పరిగణించాలని కోరారు

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య కోరుట్ల**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ గొప్ప త్యాగశీలి అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణా రావు అన్నారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన వేడుకలలో పాల్గొని కేక్ కత్తిరించి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ నయీమ్ మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్ మాజీ కౌన్సిలర్లుఎంబేరి నాగభూషణం శ్రీమతి సోగ్రాబి సంఘ లింగం యతిరాజం నర్సయ్య, శ్రీరాముల అమరేందర్, తెడ్డు విజయ్, ఎడ్ల రమేష్, కటుకం దివాకర్, చిట్యాల లక్ష్మీనారాయణ, వసీద్, ముజ్బిత్, రహీం, బన్న రాజేష్, దశరథం, కాశిరెడ్డి వెంకటరెడ్డి, రియాజ్, సోగ్రాబీ, యాటం అరుణ్, ముత్యాల గంగాధర్, నజ్జు, వసీం, రషీద్, పెండెం రమేష్, సదుల వెంకటస్వామి, కిరణ్, శ్రీను, జిందం లక్ష్మీనారాయణ, రంగు సత్యనారాయణ నేమురి భూమయ్య రమేష్ రిజ్వాన్ లక్ష్మణ్ కిరణ్ సమీద్ తదితరులు పాల్గొన్నారు.



# అర్పపల్లిలో సర్పంచ్ అభ్యర్థి సొల్లు సురేందర్ కు పెరుగుతున్న ఆదరణ.

## - ఉంగరం గుర్తు వైపు మొగ్గు చూపుతున్న ఓటర్లు - విజయం ఖాయం అంటున్న విశ్లేషకులు

**సూర్య, సారంగాపూర్**

సారంగాపూర్ మండలం అర్పపల్లిలో సర్పంచ్ అభ్యర్థి సొల్లు సురేందర్ కు రోజురోజుకు ఆదరణ పెరిగిపోతుంది. ఆయనకు కేటాయించిన ఉంగరం గుర్తు వైపు ఓటర్లు మొగ్గు చూపుతున్నారు. వైస్ ఎంపిపిగా ఉండి గ్రామానికి చేసిన అభివృద్ధి తన గెలుపుకు బాటలు వేస్తుందని సొల్లు సురేందర్ అభిప్రాయ పడుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తనదైన శైలిలో వినూత్నంగా ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు. వైస్ ఎంపిపిగా గ్రామానికి నీటి సౌలభ్యం కోసం డి 53 కెనాల్ నుండి చెరువులు నింపుటకు తూము ఏర్పాటు, వర్షాకాలంలో గ్రామానికి నీరు రాకుండా మునీశ్వర చెరువుకు మత్తడి పొడవు పెంచి పెంచడం, జిల్లా పరిషత్ పాఠశాలలో రూపాయలు 10 లక్షలతో కాంపౌండ్ వాల్, గ్రామంలోని బ్రహ్మంగారి గుడి వద్ద బోర్వెల్, వెంకటేశ్వర స్వామి మందిరానికి ఆరు లక్షలతో సిసి రోడ్డు, 25 లక్షలతో కళ్యాణ మండపం నిర్మాణం, ఒక కోటి రూపాయలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం,డి53 కెనాల్ బ్రిడ్జి డామేజ్ కాగా బ్రిడ్జి నిర్మాణానికి 29 లక్షల అరవై వేలు రూపాయలు మంజూరు చేయగా టెండర్ ప్రక్రియ పూర్తయిందని,74 లక్షలు రూపాయలతో ఐకెపి సెంటర్ గొల్లవాడ నుండి స్మశాన వాటిక వరకు తారు రోడ్డు టెండర్ పూర్తి అయిందనీ, కమ్యూనిటీ హాల్ ల నిర్మాణం, నాలుగు చర్చిలకి కాంపౌండ్ వాల్ నిర్మాణం, మంగలి షాపు నుండి డి53 కెనాల్ వరకు కోటి రూపాయలతో తారు రోడ్డు టెండర్ పూర్తయిందనీ, ఇక తనను సర్పంచ్ గా గెలిపిస్తే ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో సహకారంతో హనుమాన్



టెంపుల్ పునర్నిర్మాణం, పోచమ్మ గుడికి సిసి రోడ్డు, లైటింగ్ ఏర్పాటు ,బతుకమ్మ ఘాటు వద్ద సిసి రోడ్డు, హైమాస్ లైట్లు ఏర్పాటు, యువకులకు గ్రంథాలయం ఏర్పాటు, గ్రామపంచాయతీ నుండి హనుమాన్ టెంపుల్ వరకు, అంబేద్కర్ విగ్రహం నుండి గ్రామ పంచాయతీ వరకు సిసి రోడ్ల నిర్మాణం, త్రాగునీటి కొరత లేకుండా చూడడానికి మొదటి ప్రాధాన్యత, కొత్త దేవుళ్ల గుడి నిర్మాణం, జిల్లా పరిషత్ స్కూల్ నుండి పెంబట్ల కోనేరు వరకు తారు రోడ్డు నిర్మాణం ,బుజ్జ కుంటయ్య ఇంటి నుండి సంగంపల్లి రైస్ మిల్ వరకు తారు రోడ్డు నిర్మాణం, జిల్లా పరిషత్ హై స్కూల్లో రెండు కిచెన్ షెడ్ లో నిర్మాణం ,టాయిలెట్లు మిగిలి ఉన్న కాంపౌండ్ వాల్ పూర్తి చేయుట ,రైతుల సౌకర్యార్థం గోదాం నిర్మాణానికి సహకారం ఇవ్వనున్నట్లు ప్రచారం చేస్తున్నారు వైస్ ఎంపీపీ గా జరిగిన అభివృద్ధి చూసి అభినందిస్తున్న ఓటర్లు సర్పంచ్ గా గెలుపొందిన తర్వాత చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించిన పథకాలను విని సొల్లు సురేందర్ ను అభినందిస్తూ వాడవాడలా జననీరాజనం పలుకుతున్నారు. సురేందర్ కు గ్రామంలో రోజురోజు పెరుగుతున్న ఆదరణ చూస్తే సర్పంచ్ గా గెలవడం ఖాయం అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# పోచంపేటలో లో సర్పంచ్ అభ్యర్థి అత్తినేని నరేష్ కి ఓటర్ల నిరాజనం

## -ఉంగరం గుర్తు వైపు ఓటర్ల చూపు - గెలుపు ఖాయమంటున్న రాజకీయ విశ్లేషకులు

**సూర్య, సారంగాపూర్**

సారంగాపూర్ మండలం పోచంపేటలో సర్పంచ్ అభ్యర్థి అత్తినేని నరేష్ ఓటర్లు నిరాజనం పలుకుతున్నారని స్థానికంగా చర్చ కొనసాగుతుంది. ఎల్లవేళలా గ్రామాన్ని అంటిపెట్టుకుని ఉంటూ ప్రజా సేవను తన బాధ్యతగా భావించి అందరి మన్ననలు పొందుతున్న అత్తినేని నరేష్ గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పోచంపేట గ్రామ సర్పంచ్ స్థానం బిసి జనరల్ కు కేటాయించగా గ్రామ ప్రజల్లో నిత్యం కలివిడిగా ఉండే నరేష్ సర్పంచ్ గా బరిలో నిలిచాడు. నరేష్ కి ఉంగరం గుర్తు కేటాయించగా ఓటర్లు ఉంగరం గుర్తు వైపే మొగ్గు చూపుతున్నారు. గ్రామ వీధి దీపాలు,తాగునీటి వ్యవస్థ సరిగా పనిచేసేలా పర్యవేక్షణ, ఎలాంటి ఇబ్బందులు ఎదురైన నీటి వసతి కల్పించడం,మురుగు కాలువలు,రోడ్ల శుభ్రత కోసం రెగ్యులర్ క్లీనింగ్ పర్యవేక్షణ,గ్రామం ఎల్లప్పుడూ పరిశుభ్రమైన వాతావరణంలో ఉండేలా కృషిచేస్తానిహామీ ఇస్తున్నాడు. ఎల్లమ్మగుడి నుండి ఒడ్రెవతెలి, రాగట్ల వైపు వెళ్లే రహదారులు మరమ్మతులు చేపడతానని, భవిష్యత్తులో పూర్తిస్థాయి రహదారి నిర్మాణానికి ప్రభుత్వ సహకారంతో నిర్మిస్తానని, గ్రామంలోని ప్రతి వీధి చివరి వరకు సిమెంట్ రోడ్ల విస్తరణ చేపడతనని,వృద్ధులు, వికలాంగులు ఇంటి వద్దే పెన్షన్ అందుకునే ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుచేస్తానని, గ్రామంలోని ప్రధాన జంక్షన్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను బలోపేతం చేయడం,పేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం సమగ్ర సహాయం. పేదల వైద్యం కోసం ప్రభుత్వ పథకాల ద్వారా అవసరమైన చికిత్స సౌకర్యాలు



అందించడం, గ్రామ సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు గ్రామ సభలు నిర్వహించడం. అధికారులను గ్రామానికి తీసుకువచ్చి ప్రజల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని వివరిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటూ ప్రచారంలో దూసుకుపో తున్నాడు.నిరంతరం గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పరితపించే నరేష్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉండగా ఓటర్లు అత్తినేని నరేష్. కి ప్రచారంలో బ్రహ్మ రథం పలుకుతున్నారు. పోచంపేట గ్రామంలో అత్తినేని నరేష్ కి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూస్తే సర్పంచ్ గా గెలవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలోని ఆయా గ్రామాల్లో మొదటి విడత జరగబోయే గ్రామ పంచాయితీ ఎన్నికల దృష్ట్యా సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలులోకి తీసుకువచ్చినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జోన్ పరిధిలోని కాల్వ శ్రీరాంపూర్, కమాన్ పూర్, రామగిరి, మంథని, ముత్తారం, మంచిర్యాల జోన్ పరిధి లోని దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట మండలల్లో గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలు ఈనెల 11న జరగనున్న దృష్ట్యా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. మొదటి విడత ఎన్నికలు జరిగే గ్రామాల్లో డిసెంబర్ 9న సాయంత్రం 5 గంటల నుండి ఫలితాలు ప్రకటించే వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలులో ఉంటుందని చెప్పారు. ఈ ఆంక్షల కాలంలో నలుగురికి మించి గుంపులుగా ఉండడం పూర్తిగా నిషేధమని, ఎన్నికల వాతావరణానికి భంగం కలిగించే.. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, కవ్వింపు చర్యలు, గొడవలకు దారితీసే ప్రవర్తన ఏదైనా జరిగితే దానికి అట్టి అశాంతికి కారకులైన వారిపై చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు, ఫారెస్ట్ అధికారులు, కేంద్ర బలగాలు, హోమ్‌గార్డులు, ఎస్.పి.ఒ లకు ఈ నిషేధాలు వర్తించవని తెలిపారు. ఊరేగింపులు, ర్యాలీలు, సమావేశాలు చట్టపరమైన అనుమతిలేకుండా చేపట్టకూడదని, పోలింగ్ కేంద్రాలకు ఒక



కిలోమీటర్ పరిధిలో కర్రలు, కత్తులు, తుపాకులు, ఎలాంటి మారణాయుధాలతో సంచరించడం పూర్తిగా నిషేధమని సీపీ స్పష్టం చేశారు. తాత్కాలిక నిర్మాణాలు అయిన షామియానాలు, పందిళ్లు ఏర్పాటు చేయడానికి కూడా అనుమతి తప్పనిసరి అని చెప్పారు. మైకులు, లౌడ్ స్పీకర్ల ద్వారా పాటలు ప్రసారం చేయడం, సభలు నిర్వహించడం, ప్రజలను ఒక వర్గం మీద మరొక వర్గం రెచ్చగొట్టె విధంగా ప్రసంగాలు చేయడం నిషేధమని తెలిపారు. ఎన్నికల సమయంలో చట్టబద్ధమైన అధికారాన్ని ధిక్కరించే విధమైన ప్రకటనలు, ప్లకార్డులు, గుర్తులు ప్రదర్శించడం కూడా చట్ట విరుద్ధమని హెచ్చరించారు.

# ఒక సర్పంచ్, 34 మంది వార్డ్ సభ్యుల ఏకగ్రీవం

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని 18 గ్రామాలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఐదు క్లస్టర్లలో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అధికారులు బరిలో దిగే సర్పంచ్, వార్డ్ సభ్యుల అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేసి వారికి గుర్తులను కేటాయించారు. మొత్తం మండల వ్యాప్తంగా కేవలం బోగంపాడు గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి ఏలేటి నిర్మల ఏకగ్రీవమైనట్లు ధృవీకరించారు. అలాగే మండల వ్యాప్తంగా ఉన్న 166 వార్డు సభ్యులకు గాను 34 వార్డ్ సభ్యులు ఏకగ్రీవం కాగా, మిగిలిన 132 వార్డ్ సభ్యులకు ఎన్నికలు జరగనున్నట్లు ఎంపీడీవో రాజేశ్వరరావు తెలియజేశారు. ఇందుకు 378 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. ఈనెల 10 నుండి 15 సాయంత్రం 5 గంటల వరకు పోటీలో నిలబడే అభ్యర్థులు వారికి కేటాయించిన గుర్తులతో ప్రచారాన్ని నిర్వహించుకోవచ్చని, ఈనెల 17 ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్ నిర్వహించి, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపును జరిపి ఫలితాలను వెల్లడిస్తామన్నారు.

# గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చి దిద్దుతా

## - భీర్పూర్ గ్రామ సర్పంచి అభ్యర్థి డిష్ నర్సయ్య

**సూర్య - కథలాపూర్**




నన్ను గెలిపిస్తే గంభీర్ పూర్ గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చి దిద్దుతానని కత్తెర గుర్తు సర్పంచి అభ్యర్థి డిష్ నర్సయ్య పేర్కొన్నారు . మంగళ వారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ నన్ను గెలిపిస్తే గంభీర్ పూర్ గ్రామానికి మౌలిక వసతులు కల్పించడంలో ముందుంటానని అన్నారు . పింఛన్లు, రేషన్ కార్డులు లేని వారికి అధికారులతో మాట్లాడి అర్హులైన వారికి అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆరోగ్య శిబిరాలు నిర్వహించి పేద కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు. నన్ను నమ్మి నా గుర్తు కత్తెర కు ఓటు వేయాలని ఓటర్లను కోరారు.

# ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి.

## - ఎస్సై పాకాల గీత

**సూర్య, సారంగాపూర్**



రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని సారంగాపూర్ ఎస్సై పాకాల గీత పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ సర్పంచి ఎన్నికల నేపథ్యంలో సారంగాపూర్ మండలం లోని రేచపల్లి, లక్ష్మీదేవి పల్లి గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా తిరుగుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించు కోవాలని ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పరిశీలించిన అదనపు కలెక్టర్

**సూర్య, వేములవాడ**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న పలు మండలాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం పరిశీలించారు. వేములవాడ రూరల్, వేములవాడ అర్బన్, చందుర్తి మండలాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు.పరిశీలనలో తహసీల్దార్లు విజయ్ ప్రకాశ్ రావు, అబూ బాకర్, భూపతి, ఎంపీడీఓలు శ్రీనివాస్, కీర్తన తదితరులు పాల్గొన్నారు.



# మొదటి విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**- 700 మంది పోలీస్‌లతో పటిష్ట బందోబస్తు - పోలీస్ అధికారులు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. ఎన్నికల్లో భాగంగా మంగళవారం పోలీస్ అధికారులు, సిబ్బందితో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ ఎన్నికల విధులపై దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి యుత వాతవారణంలో మొదటి విడత ఎన్నికలు నిర్వహించడానికి 25 మొబైల్ రూట్స్, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో 7 జోనల్ టీమ్స్, 5 క్విక్ రియాక్షన్ టీమ్స్, 2 స్ట్రయికింగ్ ఫోర్స్ టీమ్‌లు ఏర్పాటు చేసి మొత్తంగా 700 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది పోలింగ్,కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ రూట్ అధికారులు తరచూ తమకు కేటాయించిన రూట్లలలో పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్ లలో ప్రశాంత వాతావరణానికి భంగం కలిగే ఏ చిన్న సంఘటన ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు.ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, అనవసర విషయాలు చర్చించవద్దన్నారు. ఓటర్లు ఎవ్వరూ సెల్ ఫోన్‌లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూత్ లోనికి తీసుకువెళ్లారాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు.జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ, ఎన్నికలు నియమావళి పాటిస్తూ, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి కోరారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు, ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ 'విజయ్ దివస్' సంబరాలు...

**సూర్య, వేములవాడ: 3**



వేములవాడ పట్టణంలోని బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విజయ్ దీవస్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కెసిఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును విజయ సూచికగా భావిస్తూ పింకు బెలూన్ లు గాలిలో ఏగరేశారు. తదనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యంగంలో ఆర్టికల్ 3ని పోందుపర్చడం వలనే పార్లమెంట్ లో బిల్లు ఆమోదించి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయనను స్మరిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రాజన్న భక్తులకు, యాచకులకు పండ్లు పంపిణీ కూడా చేశారు. తెలంగాణ చౌక్ లో తెలంగాణ తల్లికి పాలాబిషేకం చేశారు. ఈ సందర్భంగా సినియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, నిమ్మశెట్టి విజయ్,రామతీర్థపు రాజు లు మాట్లాడుతూ కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని నాయకులు గుర్తు చేశారు. ఆరోజున తెలంగాణ ప్రజలు రోడ్లపైకి వచ్చి బాణసంచాలు కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారనీ తెలియజేశారు. కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగా ఆందుకే 'విజయ్ దివాస్' పేరుతో పండుగలా జరుపుకున్నామని అన్నారు. ఆయన 2009, డిసెంబర్ 9 రోజే 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష వలన ఒక రూపం వచ్చిందని పునాద్ఘాటించారు. కేసీఆర్ దీక్ష, తెలంగాణ పోరాటం, విద్యార్థుల త్యాగాలను ప్రజలకు, భవిష్యత్ తరాలకు గుర్తుచేయాలనీ పిలుపునిచ్చారు. 2001లో టిఆర్ఎస్ ఏర్పాటు చేసి డిప్యూటీ స్పీకర్ పదవికి, ఎమ్మెల్యే పదవికి కెసిఆర్ రాజీనామా చేశారు. 2004లో టిఆర్ఎస్తో కాంగ్రెస్ పోత్తు పెట్టుకోనీ ఆటూ కేంద్రంలో, ఇటూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు కానీ తెలంగాణ ఎక్కడిదన్నా కాంగ్రెస్ నాయకులు అవహేళన చేస్తే రెండు కేంద్ర మంత్రి పదవులకు,ఆరుగురు టిఆర్ఎస్ మంత్రులుయ రాజీనామా చేసియస్ కరింనగర్ ఎంపికి రాజీనామా చేసి కెసిఆర్ కదనరంగంలోకి దూకి మళ్లి గెలిచి తెలంగాణ ప్రజల ఆకాంక్షను దేశప్రజలకు చాటిన నాయకుడు కెసిఆర్ ఆని గుర్తు చేశారు. 2008,2010,2012లో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేసి తెలంగాణ భావజాలాన్ని కేంద్ర ప్రభుత్వానికి,ఢీల్లి నాయకుడికి ఆర్థమయ్యేలే పదవి త్యాగాలతో రాజకీయ ఉద్యమ పంథా కలిగిన కెసిఆర్ నాయకత్వం ఆన్నారు. కెసిఆర్ ఆమరణ దిక్ష నేపథ్యంలో తెలంగాణ ప్రకటన ఆలస్యం కావడం వలన శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ క్రిష్టయ్యలతో పాటు 1200ల మంది ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు. వారి చావులకు కారణం కాంగ్రెస్ పార్టీయే కారణమని విమర్శించారు. నాడు సీమాంధ్రకు చెందిన కోద్ది మంది ఎమ్మెల్యేలు ఉత్తుత్తి రాజీనామాలకు తలోగ్గి డిసెంబర్ 23న తెలంగాణ ప్రకటనను వెనక్కు తిసుకున్నది కూడా నాటి కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. నాడు స్వరాష్ట్రం కోసం ఉస్మానియా విధ్యార్థులు, తెలంగాణ ఉద్యోగులు,సకల జనులు బంద్ లను, రోడ్లపై వంటవార్పు,మానవహారాలు చేసి తెలంగాణను నిర్భంధించి ఉద్యమ కార్యాచరణ చేపట్టి జెఏసిగా కెసిఆర్ ఏర్పాటు చేసి కెసిఆర్, కోదండరామ్ నాయకత్వంలో ఉద్యోగులు పెన్ డౌన్ చేసి 42రోజులు సకలజనుల సమ్మె చేసి, తెలంగాణలో పాలనను స్థంబింపచేసి తదనంతరం తెలంగాణను సాధించుకున్నామనీ ఆన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీటీసీ వెల్మ బాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, గన్నమనేని రామా రావు, ముద్రకోల వెంకన్న, గోలి మహేష్, జోగిని శంకర్, అన్నారు మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, బాలయ్య గౌడ్,వెంగల శ్రీకాంత్ గౌడ్,వాసాల శ్రీనివాస్, నీరటి మల్లేశం,పులి రవి, సత్యనారాయణ రెడ్డి, అంజత్ పాషా,మంత సందీప్, ఆంజీ, కమలాకర్,రఫిక్,బోజ్జ రమేష్,రాధకిషన్, రాకేష్,షాహిద్,ఆసద్,క్రాంతి,వకిల్ పాషా, మహేందర్ యాదవ్,సంతోష్,గౌస్ బాబా, ప్రకాష్, దాసు,ఖలీల్,సాయికృష్ణ,పందుల శ్రీనివాస్, వెంకట సాయి గౌడ్,మేడిపల్లి రాజు,కాసర్ల శ్రీనివాస్,కనపర్తి సుధాకర్తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

**- కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో ఋషివాణి విధ్యార్థుల ప్రతిభ**

**- 20 గోల్డ్, 3 సిల్వర్ మెడల్స్ కైవసం**

**సూర్య కోనరావుపేట**

రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీల్లో ఋషివాణి విధ్యానికేతన్ విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల కస్పాండెంట్ ఎర్రవెల్లి స్వామిదాసు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివారం వేములవాడ పట్టణంలో ఫస్ట్ లెవెల్ కుంగ్ ఫూ, కరాటే ఛాంపియన్షిప్‌ను వీర కుంగ్ ఫూ నిర్వహించిన టోర్నమెంటులో సన్రైజ్ తైక్వాండో ఆధ్వర్యంలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. రాష్ట్రం నుండి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన విధ్యార్థులతో కుమిటి విభాగంలో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి 20 బంగారు, 3 సిల్వరు పతకాలు సాధించారని అన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను తైక్వాండో కోచ్ ఎం. శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## జాతీయస్థాయి పోటీలకు బాలబాలికల ఎంపిక

**సూర్య కోరుట్ల**



పంజాబ్ యూనివర్సిటీ చండీగఢ్‌లో నిర్వహిస్తున్న 36వ జాతీయస్థాయి బాల బాలికల Atya Patya పోటీలకు ఎంపికైన జడ్.పి.హెచ్.ఎస్ గంభీర్పూర్, పాఠశాలకు చెందిన మ్యాకల వర్షిత్,మెట్టు గీతాంజలి, గౌతమ్ హై స్కూల్ కోరుట్లకు చెందిన భరత్, హేమ యజ్ఞప్రియలను అభినందించిన జగిత్యాల జిల్లా Atya Patya ప్రెసిడెంట్ వాసం నవీన్ కుమార్ సెక్రటరీ కొక్కుల రాజేష్,కథలాపూర్ మండల SGF కన్వీనర్ గౌటి రవీందర్, గంభీర్పూర్ హైస్కూల్ పిడి వాసాల రాజు,గౌతమ్ హైస్కూల్ PET బి.వేణుగోపాల్,కోరుట్ల స్పోర్ట్స్ క్లబ్ మెంబెర్స్ అభినందలు తెలియజేయడం జరిగింది.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టుకున్న టాస్కోర్స్ పోలీసులు

**- 1,33,000/- రూపాయల విలువ గల మద్యం, ఒక కార్ సీజ్**

**- ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు**

**సూర్య బోయినపల్లి**



పంచాయతీ ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం, డబ్బు రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవు.ఈ సందర్భంగా బోయినపల్లి ఎస్.ఐ రమాకాంత్ మాట్లాడుతు స్థంభంపల్లి గ్రామానికి చెందిన సంతోష్,సుమన్ అనే ఇద్దరు వ్యక్తులు సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ పట్టణ పరిధిలోని నంధి కామాన్ వద్ద గల వైన్స్ నుండి మద్యం కొనుగోలు చేసి స్థంభంపల్లి గ్రామానికి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు జిల్లా టాస్కోర్స్ బృందం బోయినపల్లి పోలీసులు దాడులు నిర్వహించాగా వారి వద్ద 1,33,000/- రూపాయల 253 లీటర్ల మద్యం లభించింది,ఎన్నికల నియవళి ఉల్లగించిన నేపథ్యంలో అట్టి మద్యం,వారు తరలిస్తున్న కారు సీజ్ చేసి వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని బోయినపల్లి ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం, డబ్బు రవాణాకు పాల్పడితే నియమావళి ప్రకారం చర్యలు తప్పవి ఈ సందర్భంగా ఎస్.ఐ హెచ్చరించారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సిరిసిల్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ చౌక్ వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర దేవరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం నరసయ్య, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు గోలి వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కోడం అమర్నాథ్, సంగీతం శ్రీనాథ్‌తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశాబ్దాల కల నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ

**- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం**

**సూర్య మెట్‌పల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రజల దశాబ్దాల కలను అర్థం చేసుకొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలమని ప్రకటించిన తల్లి సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం అన్నారు. మంగళవారం సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా పట్టణంలోని జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కృష్ణ రావుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కేక్ ను ఆయన కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ యామ రాజయ్య, ముఖిమ్, అజీమ్, జాకీర్, పాపేష్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారికి రెండు రోజులు సెలవులు మంజూరు చేయాలి.

## - టి జి యు యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు



**సూర్య జగిత్యాల**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు విడతలలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామ పంచాయితీ ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఇతర ఉద్యోగులకు రెండు రోజులు సెలవులు మంజూరు చేయాలని టిజియూఎస్ నునావత్ రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మూడు విడతలలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందని రాజు అన్నారు. మొదటి విడత ఎలక్షన్ 10,11 తేదీలలో ఎలక్షన్ డ్యూటీ చేసి వెంటనే 12 తేదీన పాఠశాల విధులకు హాజరై తిరిగి రెండో విడత ఎలక్షన్ డ్యూటీ 13,14 తేదీలలో చేసి మరునాడు 15న పాఠశాల విధులకు హాజరై వెంటనే మూడో విడత ఎలక్షన్ డ్యూటీ 16,17 తేదీలలో పాల్గొనడం అంటే విరామం లేకుండా నిర్విరామంగా డ్యూటీ చేస్తున్నారని అన్నారు. కంటిన్యూ గా త్రీ ఫేజ్ ఎలక్షన్ రోజు విడిచి రోజు ఉండడం వలన ఎలక్షన్ డ్యూటీ చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి లోనయ్యి అలసిపోయే అవకాశం ఉందని అన్నారు. ఎలక్షన్ డ్యూటీ చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులు 12,15 తేదీలలో మళ్లీ పాఠశాల విధులకు హాజరవ్వడమంటే ఆరోగ్య సమస్యలు కొని తెచ్చుకోవడమేనని అన్నారు. ఎలక్షన్ డ్యూటీ అంటేనే ఒత్తిడితో కూడుకుందని అందులో మూడు ఫేజ్ లలో డ్యూటీ పడ్డ వారి పరిస్థితి అన్నారు. మూడు ఫేజ్ లలో ఎలక్షన్ డ్యూటీ పడ్డ ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండు రోజులు 12,15 లలో సెలవు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టి జి యు యస్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

# ఘనంగా విజయ్ దివస్ వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

డిసెంబర్ 9 విజయ్ దివస్ సందర్భంగా మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ క్షీరాభిషేకం చేసి, గులాబీ బెలూన్లు గాలిలోకి వదిలి, తాసిల్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బిఆర్ఎస్ నాయకులతో కలిసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సారధి కేసీఆర్ స్వరాష్ట్రం కోసం 11 రోజుల ఆమరణ దీక్ష చేపట్టి ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వెలువడింది తెలంగాణ ప్రజల ఆకాంక్ష సహకారానికి తొలి అడుగుపడ్డ చారిత్రకమైన రోజు డిసెంబర్ 9 అని అన్నారు. తెలంగాణ తల్లిని మార్చిన దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కాంగ్రెస్ పెట్టిన విగ్రహం కాంగ్రెస్ పార్టీ తల్లే అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్, సమిండ్ల శ్రీనివాస్, శివ కేసరి బాబు, శ్రీరాముల సత్య నారాయణ, శ్రీధర్ రెడ్డి, మహేందర్, మండల పట్టణ అధ్యక్షుడు ఏలేటి అనిల్ కుమార్, ఆనంద్ రావు, తుమ్మ గంగాధర్, తేలు రాజు, జగిత్యాల ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, పట్టణ ఉప అధ్యక్షుడు వొళ్ళెం మల్లేశం సీనియర్ నాయకులు శీలం ప్రవీణ్, కమలాకర్ రావు, చింతల గంగాధర్, వెంకటేశ్వర్ రావు, దయాల మల్లారెడ్డి, కొరుగంటి రాము, వనమాల నిరంజన్, బోగ గంగాధర్, నక్క గంగాధర్, రాగుల రాజు, సాగి సత్యం రావు, మల్లేశం, విజయ రామ రావు, ముసిపట్ల లక్ష్మీ నారాయణ, ఎల్లా రాజన్న, కిషోర్, నాదేం శంకర్, రవి, గంగారం, మల్లేశం, గంగారెడ్డి, సాంబారి గంగాధర్, జలంధర్, రిజ్వాన్, గంగ రావు, శ్రీనివాస్ గౌడ్, గంగిపెల్లి వేణుమాధవ్, పెండం గంగాధర్, ప్రశాంత్ రావు, లక్ష్మణ్ రావు, సాగర్ రావు, సందకరి సురేష్, గాజుల శ్రీను, తోట మహేష్, బాలే చందు, లింగన్న, భాస్కర్ నాయక్, సుమన్, మోహన్, నీలి ప్రతాప్, ప్రణయ్, అరవింద్, బత్తిని లింగన్న, పోచమల్లు, రాజేష్, నారపాక రవీందర్, చేనే తిరుపతి, యోహాన్, వెంకట్, నవదీప్, రమేష్, జునెడ్, జవీద్, చరణ్, వేణు, శరత్, లోకేష్, మణి, ఇమ్రాన్, రఫీక్, మహిళ నాయకులు అనురాధ, లత, కవిత, సత్తెమ్మ, సరిత పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల ఆకాంక్షలకు స్ఫూర్తిగా రూపుదిద్దుకున్న తెలంగాణ తల్లి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సబ్బండ వర్గాల ఆకాంక్షలకు స్ఫూర్తిగా తెలంగాణ తల్లి విగ్రహం పెద్దపల్లి కలెక్టరేట్ ప్రాంగణంలో రూపుదిద్దుకుంది. సమీకృత కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ వేణు తో కలిసి ఆవిష్కరించారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత డిసెంబర్ 9న అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై మొదటిసారిగా సానుకూల ప్రకటన చేసిందని, ప్రత్యేక రాష్ట్ర పోరాట ఫలితాలను స్మరించుకుంటూ తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం సంప్రదాయాల సంస్కృతి, పోరాట స్ఫూర్తికి ప్రతీకంగా నిలిచేలా తెలంగాణ తల్లి చేతిలో ఒకవైపు కొడవలి మరోవైపు పోతం/జవలి సంపద సిరి సంపత్తి సూచకంగా ఉంటుందని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం పాదాల వద్ద తెలంగాణ భూభాగాన్ని సూచించే చిహ్నాలు పల్లె బతుకులు సంప్రదాయాలు జానపద సంస్కృతి ప్రతిజాత్మక రూపాలు కనిపిస్తాయని తెలిపారు. తెలంగాణ తల్లి ఆకృతి, వేషధారణ, ఆభరణాలు అన్ని తెలంగాణ పల్లె మహిళల సంప్రదాయ వైభవాన్ని ప్రతిభ నుంచి రూపకల్పన చేశామని, ఈ విగ్రహం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జరిగిన దీర్ఘకాల పోరాటాన్ని ప్రజల త్యాగాలను జానపద సంస్కృతిక వారసత్వాన్ని ప్రతీకగా శాశ్వత దినంగా భావించ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిపాలన అధికారి బి. ప్రకాష్ , ఆర్ అండ్ బి ఈ ఈ బావ్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ దీక్షతో ప్రత్యేక రాష్ట్ర ప్రకటన

## - ఘనంగా విజయ దివస్ వేడుకలు

**సూర్య హుజురాబాద్**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సారధి కేసీఆర్ 2009లో చేసిన దీక్ష తో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి రాష్ట్ర ప్రకటన ఇచ్చిన రోజు విజయ దివస్ అని బిఆర్ఆర్ నాయకులు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ తల్లి చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 9, 2009 రోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పోరాట చరిత్రలో మరుపురాని చారిత్రాత్మకమైన రోజని అన్నారు. కేసీఆర్ చేసిన దీక్ష ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రకటన చేసిన రోజని అన్నారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ తీరిన రోజు కాబట్టి దీనిని విజయ దివస్ గా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాలంలో ప్రత్యేకమైన రోజును నేటి తరానికి తెలియజేయాలని, కేసిఆర్ రాష్ట్ర సాధన కోసం చూపిన పోరాట పటిమ వల్ల ఇది సాధ్యమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తున్న రెండు సంవత్సరాల్లో రాష్ట్ర ప్రజలు అనేక మోసాలకు గురయ్యారని అన్నారు. అమలు కానీ వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలు మరిచి ప్రజా పాలన నయవంచన పాలనగా మారిందని అన్నారు. కేసిఆర్ చూపిన మార్గంలో గులాబీ సైన్యం నడుస్తుందన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ మాజీ చైర్ పర్సన్ గందే రాధిక, మాజీ కౌన్సిలర్లు కల్లేపల్లి రమాదేవి, కుమారస్వామి, నాయకులు చందా గాంధీ, ఆర్కే రమేష్, ధనవర్ల రాజు, పంజాల కుమారస్వామి, ఇమ్రాన్ శ్రీధర్, రోషే%శీ%దర్, సమ్మయ్య, లక్ష్మణమూర్తి, దిల్ శ్రీనివాస్, తిరుపతి, వెంకటేశ్వర్లు, విక్కి, డిష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమించిన స్కానింగ్ సెంటర్లకు హెచ్చరిక నోటీసులు జారీ

## - జిల్లా వైద్యాధికారి డా ప్రమోద్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



నిబంధనలు అతిక్రమించిన స్కానింగ్ సెంటర్లకు హెచ్చరిక నోటీసులు జారీ చేశామని జిల్లా వైద్యాధికారి డా ప్రమోద్ కుమార్ అన్నారు. మంగళ వారం జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశం జిల్లా వైద్యాధికారి కార్యాలయం లొ నిర్వహించడం జరిగింది. మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి జిల్లా సలహా సంఘ సభ్యులకు స్వాగతం పలికారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ కోసం అమలవుతున్న నియమ నిబంధనలను కమిటీ తో చర్చించారు. ప్రస్తుతం జిల్లాలో 80 స్కానింగ్ సెంటర్స్ అనుమతి పొంది ఉన్నాయి. లింగ వివక్ష చూపరాదని, ఆడవారి నిష్పత్తి పెంచవలెనని తెలిపారు. మన రాష్ట్రంలో వెయ్యి మంది మగ పిల్లలకు కేవలం 902 మంది ఆడపిల్లలు మాత్రమే ఉన్నారని . మన జగిత్యాల జిల్లాలో 956 మంది ఆడపిల్లలు ఉన్నారని అందుకే లింగ నిష్పత్తి పెంచవలెనని తెలిపారు. మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతినెల ఆన్లైన్ పోర్టల్ లో పొందు పరుచడం 5వ తారీఖు లోపల వారికి కేటాయించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కార్యాలయంలో సమర్పించవలెనని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ లు డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ అర్చన, సీనియర్ గైనకాలజిస్ట్ , డాక్టర్ కనకదుర్గ ,డాక్టర్ విశ్వభారతి, డాక్టర్ సాయి సుధా,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచందర్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణారావు స్వచ్ఛంద సంస్థ సభ్యులు తొటు రామచంద్రం ,బొబ్బతి కరుణ,హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్ , రాజేశం ఏనుగంటి సూపర్వైజర్ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముస్లిం మైనారిటీ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కొత్త కార్యవర్గం ఎన్నిక

**సూర్య కరీంనగర్ టౌన్**



రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు, కంపెనీ అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో తెలంగాణ ముస్లిం మైనారిటీ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఇట్టి ఎన్నికలలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా షేక్ మీర్జాన్ టెస్టర్ గ్రేడ్ వన్, జిల్లా కార్యదర్శిగా మొహమ్మద్ అలీమ్ లైన్మెన్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ గా మొహమ్మద్ ఫారూఖ్ LI, అడ్వైజర్ గా ఎంఏ సత్తార్ SLI ను ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి ఎన్నికలకు సహకరించిన రాష్ట్ర నాయకులకు, కంపెనీ నాయకులకు కొత్తగా ఎన్నుకోబడిన కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శుల వారికి తరపున ధన్యవాదములు తెలపడం జరిగింది.

# గ్రామాల అభివృద్ధి పట్ల కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదు

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణా రెడ్డి

**సూర్య హుజురాబాద్:**



గ్రామాల అభివృద్ధి పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని, బిఆర్ఎస్ అభివృద్ధి చేయలేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం బిజెపిలో తూముల వెంకట్రావు చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి కానీ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి గాని గ్రామ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని, ఆ రెండు పార్టీల అభ్యర్థులకు ఓట్లు వేస్తే గ్రామ అభివృద్ధిని వ్యతిరేకించినట్లేనని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు వేయడం దండగన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే గ్రామాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని, ఇప్పుడు లేకుండా గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి అడ్డగోలు హామీలిచ్చి ప్రజలందరిని దారుణంగా మోసం చేసిందన్నారు. ప్రధానంగా వంద రోజుల్లో ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క గ్యారంటీను కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. రెండేళ్లుగా గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా గ్రామాలకు ఒక్క రూపాయి ఇవ్వకుండా నేడు కేవలం కేంద్ర ప్రభుత్వ నిధుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్లకు వెళ్ళింది తప్ప, గ్రామాల మీద ప్రేమతో కాదనే విషయాన్ని ప్రజలందరూ గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాముల కుమార్, పారిపెల్లి కొండాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సింగిరాల రామరాజు, మల్లా రెడ్డి, అల్లి శివ, చంద్ర గిరి, పున్నం చందర్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణం లో ఎన్నికల నిర్వహణ లక్ష్యం ప్రత్యేక పోలీసు భారీ బందోబస్తు ఏర్పాట్లు పూర్తి శాంతి భద్రతకే ప్రాధాన్యం

- ప్రజలు అభ్యర్థులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- ఎన్నికల నేపథ్యంలో పోలింగ్కు 44 గంటల ముందు నుండే సైలెంట్ పీరియడ్ అమలు
- ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా పారదర్శకంగా నిర్వహించేందుకే పోలీసులు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేస్తూ పోలీస్ శాఖ అన్ని విధాల భారీ బందోబస్తు చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొత్తం జిల్లాలో రెండు అంతరాష్ట్ర చెక్పోస్టులు మూడు అంతర్ జిల్లా చెక్పోస్టులు 25 ఎఫ్ ఎస్ టి 5 ఎస్ ఎస్ టి బృందాల ద్వారా నిరంతరం వాహన తనిఖీలు జరుగుతున్నాయని తెలిపారు పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు తో పాటు అదనంగా మొదటి విడతలో 54 రూటు మొబైల్స్ టీమ్స్ 10 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ మూడు స్పెషల్ ట్రైనింగ్ ఫోర్స్ టీమ్స్ రెండో విడతలో36 స్పెషల్ ట్రాకింగ్ ఫోర్స్ స్పెషల్ ట్రాకింగ్ ఫోర్స్ 7 స్ట్రైకింగ్ ఫోర్స్ మూడు స్పెషల్ ట్రైనింగ్ ఫోర్స్ మూడో విడతలో 37 రూటు మొబైల్స్ 8 ట్రాకింగ్ ఫోర్స్ మూడు స్పెషల్స్ ట్రైనింగ్ ఫోర్స్ల ద్వారా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు మొత్తం జిల్లాలో 33 క్రిటికల్ 33 సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో ప్రత్యేక బందోబస్తు చర్యలు తీసుకోబడ్డది. మద్యం ప్రలోభాలపై ప్రత్యేక దృష్టితో 50 కేసుల మద్యం 536.77 లీటర్లు చిట్ట విరుద్ధ బహుమతులుగా గుర్తించిన 41 ఇత్తడి బిందెలు స్వాధీనం చేసుకున్నాము ఇప్పటివరకు 100 బైండోవర్ కేసుల్లో ఒక వంద 95 మందిపై చక్రవర్తన కోరుతూ చర్యలు తీసుకోబడ్డాయి. డ్రై డే సందర్భంగా ఫస్ట్ ఫేస్ నకు డిసెంబర్ 9 2025 సాయంత్రం ఐదు గంటల నుండి డిసెంబర్ 11 2025 ఎన్నికలు ఫలితాలు ప్రకటించే వరకు సెకండ్ ఫేస్ నకు డిసెంబర్ 12 2025 సాయంత్రం 5 గంటల నుండి డిసెంబర్ 14 2025 ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 15 సాయంత్రం 5 గంటల నుండి డిసెంబర్ 17 ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు జిల్లాలో మద్యం విక్రయం రవాణా సరఫరా పూర్తిగా నిర్దే నిషేధించబడింది. పోలింగ్ బూతులలో మొబైల్ ఫోన్లో ఎలక్ట్రానిక్ పరికరాలు ఇంకు వంటి వస్తువులను తీసుకు వెళ్ళరాదని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రభావితం చేయకుండా ఉండేందుకు ఒక వంద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్144 అమల్లో ఉంటుందని నలుగురికి మించి గుంపులుగా ఉండడం నిషేధించబడిందని రాత్రివేళ గుంపులుగా తిరగడం మద్యం సేవించి గొడవలకు దిగడం ఓటర్ల పై ఒత్తిడి చేయడం డబ్బు లేదా బహుమతులతో ప్రలోభ పెట్టడం అనేవి తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు అసత్య వార్తలు వదంతులు వ్యాప్తి చేసే వారిపై ప్రత్యేక నిగా పెట్టబడింది సోషల్ మీడియా దుర్వినియోగం ద్వారా ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరిగితే సంబంధిత వ్యక్తులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతి ఓటరు ఎలాంటి ప్రలోభాలు లేకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛాయిత వాతావరణంలో వినియోగించుకోవాలని ఎస్పి సూచించారు. ఎన్నికల సమయంలో ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు 24 గంటల ప్రభుత్వంగా ఉంటారని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణకై పోలీసుల భారీ ఫ్లాగ్ మార్చ్

**సూర్య, వీణవంక**




ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు, శాంతి భద్రతలను కాపాడేందుకు హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీసులు వీణవంక మండలంలో భారీ ఫ్లాగ్ మార్చ్ (బల ప్రదర్శన) నిర్వహించారు. మంగళవారం వీణవంక మండల పరిధిలోని చల్లూరు, రెడ్డిపల్లి, వీణవంక గ్రామాల్లో ఈ రూట్ మార్చ్ జరిగింది. ?హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మి నారాయణ, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ ఫ్లాగ్ మార్చ్లో సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, జమ్మికుంట టౌన్ సీఐ రామకృష్ణ, హుజురాబాద్ టౌన్ సీఐ కరుణాకర్, హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్, కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి, సైదాపూర్ ఎస్ఐ తిరుపతి, ఇల్లందుకుంట ఎస్ఐ క్రాంతి, జమ్మికుంట ఎస్ఐ నాగరాజు లు పాల్గొన్నారు. వీరితో పాటు 60 మంది పోలీస్ సిబ్బంది, 17 మంది ఎస్ఏటీ సిబ్బంది బలప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో పోలీసుల 'రూట్ డామినేషన్' (ప్రాంతంపై ఆధిపత్యం), బలప్రదర్శన ద్వారా ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం, అసాంఘిక శక్తులకు గట్టి హెచ్చరిక పంపడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల సమయంలో చట్ట వ్యతిరేక చర్యలు, బెదిరింపులు, ఏవైనా అనుచిత సంఘటనలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**



4 కోట్ల తెలంగాణ ప్రజల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి, ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించి, విద్యార్థుల ఆత్మబలిదానాన్ని చూసి చలించిపోయినటువంటి తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగిందని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ లు మాదాసు సునీల్, ఎండి. రషీద్, మాజీ సర్పంచ్ లు మ్యాక వీరయ్య, చిన్నాల ఐలయ్య, నాయకులు ఈదునూరి పైడి కుమార్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, అడిగొప్పుల సంపత్, గ్రామ అధ్యక్షులు ఒరేం శ్రీనివాస్, బండారి లక్ష్మణ్, కట్కూరి ఉపేందర్ రెడ్డి, గాజుల శ్రీనివాస్, మోటం శ్రీనివాస్, ఎండి. రజాక్, ఆవాల రామకృష్ణ, ఒరేం అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఏరియా ఆసుపత్రి తనిఖీ

**సూర్య-గోదావరిఖని:**




సింగరేణి 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల సందర్భంగా మంగళవారం ఇక్కడి సింగరేణి ఏరియా ఆసుపత్రిని తనిఖీ బృందం కన్వీనర్ డాక్టర్ పి.రమేష్ బాబు, ఇతర సభ్యులు సందర్శించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, ఎస్ఓటు జిఎం చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్ రావు, ఏరియ రక్షణ అధికారి సాయి ప్రసాద్, తనికీ బృదం డాక్టర్ శేషగిరిరావు, కమిటి సభ్యులు హరి శంకర్ డిజియం, ఏరియా హాస్పిటల్ ఎసిఎంఓ డాక్టర్ బి.అంబికా, డివైఏసిఎంవో ప్రసన్నకుమార్, డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ అరవింద్ పాల్గొన్నారు. అనంతరం ఏరియా హాస్పిటల్ లోని పి.ఎం.ఇ సెక్షన్ నందు ఉద్యోగుల రికార్డులను తనిఖీ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవాలు ప్రతిభ కనబరచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తనిఖీ బృందం కన్వీనర్ డాక్టర్ పి.రమేష్ బాబు మాట్లాడుతూ ఉద్యోగి ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ అభివృద్ధి చెందుతుందని, అందుకు వైద్య బృందం చేస్తున్న సేవలు ఎంతో బాగున్నాయని అన్నారు. గతంలో భూగర్భ గనులలో ఎంతో పని ఒత్తిడికి గురి అయిన సందర్భంగా వివిధ వ్యసనాలకు అలవాటు పడేవారని ఇపుడు మిషన్ మైనింగ్ ద్వారా తేలిక పాటి పనుల వలన కుడా కొందరు విధులకు గైర్హాజరు కావడం జరుగుతుందని, వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చుదిద్దుటకు డాక్టర్ లు, మెడికల్ సిబ్బంది బాధ్యత తీసుకోవాలని అన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో నిబంధనలు పక్కాగా పాటించాలి

### -ఆర్డివో పార్థసింహ రెడ్డి

**సూర్య,లింగంపేట్**



పోలింగ్ కేంద్రాల్లో నిబంధనలు పక్కాగా పాటించాలని ఎల్లారెడీ ఆర్డివో పార్థసింహ రెడ్డి ప్రొసిడింగ్, సహాయ ప్రొసిడింగ్ అధికారులకు సూచించారు.ఆయన మంగళవారం లింగంపేట్ మండలంలోని లింగంపల్లి పరిదిలోని ఫంక్షన్ హాల్లో రెండవ విడుత గ్రామ పంచాయతీ ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు ఎన్నికల సమయంలో ప్రతి అధికారి బాధ్యతయుతంగా పనిచేయాలన్నారు.ప్రొసిడింగ్ అధికారులు పోలింగ్ ప్రక్రియ సమగ్రంగా పర్యవేక్షించి ఎలాంటి లోపాలకు తావివ్వకుండా పోలింగ్ సమర్థవంతంగా అమలయ్యే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు.అనుమతి ఉన్నవారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతించాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సమయంలో ఏవైన అడ్డంకులు,సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.పోలింగ్ ఈ నెల 14 న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు నిర్వహిచ్చాలన్నారు.శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని పోలింగ్ రోజు అమలు అయ్యేవిదంగా చూడాలన్నారు.ప్రొసిడింగ్, సహాయ ప్రొసిడింగ్ అధికారులు సమయ పాలన పాటిస్తూ నిర్దేశించిన సమయాన్నికి పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్,తహసీలదార్ సురేష్, శిక్షకుడు వహీద్ సిద్ధికి,ప్రొసిడింగ్,సహాయ ప్రొసిడింగ్ అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ తోనేఅభివృద్ధి సాధ్యం

**సూర్య కోరుట్ల రూరల్**



భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ వారి తరుపున బీజేపీ బలపరిచిన వెంకటాపుర్ సర్పంచ్ అభ్యర్థి సంకు నరేందర్ మరియు చిన్న మెటీపల్లి సర్పంచ్ అభ్యర్థి పంచిరి విజయ్ ని సర్పంచ్ గా గెలిపించాలని ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించిన జిల్లా నాయకులు సూదవేని మహేష్, మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ మడవేని నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్, ఎర్ర రాజేందర్, ఓం ప్రకాష్, బీజేవైఎం నాయకులు ధమ్మా సంతోష్, రగంశెట్టి సాయి కృష్ణ, కంఠం శ్రీనివాస్, తైదల ప్రశాంత్ ప్రేమ సాగర్ మరియు గ్రామాల యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**



గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదటి దశలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, జనరల్ అబ్జర్వర్ శ్యాంప్రసాద్ లాల్ సమక్షంలో మంగలవారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎన్.ఐ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఏకగ్రీవం అయిన వాటిని మినహాయిస్తూ, ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.

## నెట్, సెట్ పరీక్షల కోసం అవసరమైతే పీజీ పరీక్షలు వాయిదా

**సూర్య కరీంనగర్**

శాతవాహన విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తీసుకొచ్చిన డిమాండ్లలో ప్రధానంగా నెట్, సెట్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నామని అప్పుడే పీజీ పరీక్షలు కూడా ఉన్నాయని అందువలన పరీక్షలను రద్దు చేయాలని ప్రతిపాదించగా ఉపకులపతి, రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్, పరీక్షల నియంత్రణ అధికారి సురేష్ కుమార్, ప్రిన్సిపల్స్ తో కలిసి చర్చించి నెట్, సెట్ పరీక్షలు ఉన్న రోజు పీజీ పరీక్షలను వాయిదా వేసి సంక్రాంతి సెలవుల తర్వాత వాటిని నిర్వహిస్తామని తెలియజేశారు. అధ్యాపకులు విద్యార్థులు, విశ్వవిద్యాలయ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# సర్పంచిగా గెలిపించండి, గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

**- సుందరగిరి సర్పంచ్ అభ్యర్థి జంగ వెంకటరమణారెడ్డి -శిరీష**

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో సర్పంచిగా బరిలో ఉన్న జంగ వెంకటరమణారెడ్డి –శిరీష, సర్పంచిగా బారి మెజారిటీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి జంగ శిరీష కోరారు. సుందరగిరి గ్రామపంచాయతీని మోడల్ గ్రామపంచాయతీగా తీర్చి దిద్దుతానని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో నా భర్త జంగా వెంకటరమణారెడ్డి సుందరగిరి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ చైర్మన్ గా ఉండి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపించారు. ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దారు. ఇప్పుడు చిగురుమామిడి మండలంలో సింగిల్విండో చైర్మన్ గా ఉండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, నన్ను సుందరగిరి గ్రామ సర్పంచిగా గెలిపిస్తే సంక్షేమ పథకాలు మంజూరు చేయించి, సాగునీటి బావులు, గ్రామంలో ప్రతి వీధికి సిసి రోడ్లు, సీసీ కెమెరాలు, పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణము పూర్తి చేసి,ప్రతి ఇంటికి ఉచిత నల్ల కనె క్షన్ త్రాగునీరు అంది స్తామని మన గ్రామ పంచాయతీలో ప్రైమరీ ఆరోగ్య కేంద్రము కొత్త భవనంకు ఏర్పాటు చేస్తామని, ఇతర మౌలిక వసతులు కల్పిస్తామని,




సంక్షేమ పథకాలను మంజూరు చేయించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రతి నెల ఒకటో తారీకు నుండి 12వ తారీకు వరకు ప్రతిరోజు ప్రతివార్డు తిరిగి ఒక్కొక్క వార్డులో ప్రజలకు ఏమి కావాలో అడిగి తెలుసుకుని అభివృద్ధి పనులు చేపిస్తానని హామీ ఇచ్చారు.ఎంపీ,ఎమ్మెల్యే నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని అగ్ర పతంలో నిలబెడుతున్నని అన్నారు. ఈ గ్రామంలో ప్రతి వార్డులో వీధి లైట్లు ఏర్పాటు చేస్తానని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మెరుగైన విద్య బోధన కృషి చేస్తానన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సేవలు మెరుగుపరుస్తానన్నారు. ప్రతి అంగన్వాడి సెంటర్ కు కొత్త భవనము ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం కాకుండా గ్రామ సభలో నిధులు ఖర్చుల వివరాలు చూపిస్తామన్నారు. రాజకీయాలకి అతీతంగా ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రభుత్వ పథకాలను అర్హులు అయిన వారికి నేరుగా అందే విధంగా కృషి చేస్తానన్నారు. క్రీడ మైదానము చదును చేసి పూర్తి అంగులతో బాగు చేయిస్తాన్నానరు. అవసరం ఉన్నచోట కొత్త డ్రైనేజీ నిర్మాణం చేపిస్తామని మహిళా కుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణములో ఎలాంటి అవకతవకలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు మంత్రుల సహాయ సహకారంతో గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేపిస్తామన్నారు.ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి జంగా వెంకట రమణారెడ్డి–శిరీష గ్రామపంచాయతీ ఓటర్లను అభ్యర్థించారు.

# నర్సింగాపూర్‌లో శ్రీ పాదుకాపీఠం ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవం

**-రెండు రోజులపాటు వేదోక్తంగా కార్యక్రమాలు**

**సూర్య, వీణవంక**




వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో కిషన్ ప్రసాద్ రావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొలువై ఉన్నటువంటి నిర్వహించబడుతున్న శ్రీ అయ్యప్ప స్వామి వారి పాదుకాపీఠం ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవం ఘనంగా జరగనుంది. ఈ వార్షికోత్సవ కార్యక్రమాలు డిసెంబర్ 10, 2025 బుధవారం నుండి డిసెంబర్ 11, 2025 గురు వారం వరకు రెండు రోజుల పాటు వేద పండితుల చేత వేదోక్తంగా నిర్వ హించబడును. బుధవారం ఉదయం ఎనిమిది గంటల నుండి కార్యక్రమా లు ప్రారంభమవుతాయి. ఇందులో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవా చనం, నవగ్రహారాధన, నాంది పూజలు, ప్రతిష్ఠిత దేవత మంటపారాధన లు, గోపూజ, గంగ నయన హారతి పూజ వంటి వేదోక్త పూజా కార్యక్రమా లను నిర్వహిస్తారు. ముఖ్యంగా శ్రీ సిద్ధి బుద్ధి సమేత గణపతి కళ్యాణ మహోత్సవం, గణపతి హోమం అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ కార్యక్రమాల అనంతరం దర్శనానికి విచ్చేసినటువంటి భక్తులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. గురు వారం ఉదయం ఎనిమిది గంటలకు శ్రీ పాదుకా పీఠం నందు ప్రతిష్ఠించబడినటువంటి దేవతామూర్తులకు ప్రత్యేక విశేష అభిషేకం, హారతి, తీర్థ వినియోగము జరుగును. అనంతరం సాయంత్రం 6.30 గంటల నుండి శ్రీ చంద్రమౌళి వెంకటేష్ శర్మ ఆధ్వర్యంలో అత్యంత ప్రధానమైన ద్వితీయ వార్షికోత్సవ మహా దివ్య పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అల్పాహార కార్యక్రమం ఉంటుంది. ?ఈ రెండు రోజుల వార్షి కోత్సవ కార్యక్రమాలను శ్రీ పాదుకాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ దండం రాజు, ఫణిందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ

**-డిసెంబర్ 9 తెలంగాణ చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు**

**-మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ ఉద్యమం అంటేనే కేసీఆర్, ఆయన చేపట్టిన దీక్ష, అమరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రం అని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలో దీక్షా విజయ్ దివస్ కార్యక్రమాన్ని కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలవేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ ఆమరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ కేసీఆర్ అంటే పోరాటమని.. కేసీఆర్ దీక్ష ఫలితంగానే డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడిందని గుర్తు చేశారు. కేసీఆర్ దీక్ష లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేదా అని ప్రశ్నించారు. దీక్ష చేయకపోతే ఢిల్లీ దిగి వచ్చేదా అని నిలదీశారు. డిసెంబర్ 9 అనేది తెలంగాణ చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని అన్నారు. డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం లేదని తెలంగాణ ఉద్యమంలో ఈ 3 రోజులు చాలా కీలకమైనవి అని చెప్పుకొచ్చారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు మూల విజయ రెడ్డి, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణ వేణీ, గాధం విజయ, బాదే అంజలి, చెలకలపల్లి శ్రీనివాస్, బోడ్డుపల్లి శ్రీనివాస్, బుర్రి వెంకటేష్, నారాయణదాసు మారుతి, దొమ్మేటీ వాసు, చల్లా రవీందర్ రెడ్డి, పిల్లి రమేష్, గుంపుల లక్ష్మి, గుర్రం పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# బాయిల్డ్ మిల్లు అవకతవకలపై విచారణ జరపాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

**సూర్య, జమ్మికుంట**



రైతుల నుంచి ధాన్యం సేకరణ విషయంలో జమ్మికుంట సప్తగిరి మిల్లులో చేస్తున్న నిలువు దోపిడీ, అవకతవకలపై ఉన్నతస్థాయిలో విచారణ జరపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం జమ్మికుంట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పంజాల శ్రీనివాస్ మాట్లాడారు. . వారికి కేటాయించిన ఐకెపి ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యంలో తేమ, తాలు, తప్ప వంటి లోటు పాట్లను ఆసరాగా చేసుకుంటూ రైతులను తీవ్రంగా దోపిడీ చేశారని పేర్కొన్నారు. సదరు సప్తగిరి ఇండస్ట్రీస్ మిల్లులో ఐకెపి కేటాయించిన ధాన్యానికి, మిల్లు ద్వారా చూపించిన ట్రక్ షీట్ లో భారీగా వ్యత్యాసం చూపిస్తూ రైతులను నిలువు దోపిడీ చేశారని తెలిపారు. ఒక్కో రైతుల నుంచి 10,20 30 ఇలా క్వింటాళ్ల కొద్ది వ్యత్యాసం చూపించి సదరు మిల్లు వ్యాపారి భారీ దోపిడీకి పాల్పడ్డారని పేర్కొన్నారు. గతం లో మరాడించి ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని సకాలంలో ఇవ్వకున్నా చర్యలు కానరాలేదు. కోట్లాది రూపాయలలో బ్యాంకు గ్యారంటీలు చెల్లిస్తూ రైతులను నిలువు దోపిడీ దందా కొనసాగిస్తున్నారని అన్నారు. అందుకు కొంత మంది అధికారులు సైతం మద్దతిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జమ్మికుంట మండల కార్యదర్శి గజ్జి ఐలయ్య, వీణవంక మండల కార్యదర్శి రాంగోపాల్, సమ్మయ్య పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి సహకారం అందజేస్తాం

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య,గంగాధర**



గంగాధర గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందజేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారు. మంగళవారం గంగాధరలో సర్పంచు అభ్యర్థి పడాల భాగ్యలక్ష్మి రాజన్న కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో పెండింగ్లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సహకారం అందజేస్తామన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామన్నారు. సర్పంచ్, ఎంపీటీసీగా, ఎంపీటీసీగా రెండుసార్లు ఓడిపోయిన పడాల భాగ్యలక్ష్మి రాజన్నకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. అధికార పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అవినీతి నిర్మూలనలో యువత పాత్ర కీలకం

**సూర్య, కరీంనగర్ టౌన్**




స్థానిక వివేకానంద డిగ్రీ, పిజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవినీతి రహిత దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి నిర్మూలనలో యువత పాత్ర చాలా కీలకమైనదని,దానిని ఏ రూపంలో ఉన్న ప్రతిఘటించాలని విద్యార్థులకు సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధనపురి సాగర్ మాట్లాడుతూ యాంటీ కరప్షన్ బ్యూరో (ACB) టోల్ ఫ్రీ నెంబర్ 1064 గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిప ల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, ఏ సి ఓ బి. సంపత్ కుమార్ ఏవో బి. శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు ధనపురి సాగర్, నాంపల్లి శ్రీనివాస్, విభాగఅదిపతులు డా. గోపీ కృష్ణ, డా. అబ్దుల్ సలీం, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన వెంకట్రావు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో తూముల వెంకట్రావు మంగళవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. బిజెపి ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి చేయడానికి బిజెపి లో చేరానని వెంకట్రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాముల కుమార్, ప్రధాన కార్యదర్శి పారిపెల్లి కొండాల్ రెడ్డి, ఇనకొండ తిరుపతి రెడ్డి, సింగిరాల రామరాజు, ఎడవెల్లి మల్లారెడ్డి, అల్లి శివ, చంద్ర, గిరి, రావుల పున్నం చందర్ పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య, మెట్‌పల్లి**



కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఏర్పాటుచేసిన కేక్ ను ఆయన కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ మైనారిటీ సెంట్రల్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఎస్.కె వకీల్, పట్టణ మాజీ అధ్యక్షుడు ఖమ్మం నాగరాజు, కరీంనగర్ పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కుందేళ్ళ మురళి, తూర్పు లక్ష్మయ్య, రైతు నాయకులు కొమ్మిరెడ్డి నడిపి లింగారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ పట్టణ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు